Follow: @ANNTELUGU
ANN తెలుగు
07-02-2025
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 67 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

**టాప్ న్యూస్**

### కేసీఆర్ పై కక్షతో జలధారను ఎండబెడుతున్నారు


- వేసవి రాకముందే గోదారిని ఎడారి చేశారు
- ఎమ్మెల్సీ కవిత ఆరోపణ



03

### కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్

- కొండపర్తిలో వెల్లివిరుస్తున్న సంతోషం




02

### తొలి వన్డేలో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్

- శ్రేయస్, గిల్, అక్షర్ హాఫ్ సెంచరీల మోత
- జడేజా స్పిన్ మ్యాజిక్



08




## పాలమూరు-రంగారెడ్డికి కేంద్రం షాక్

**జాతీయహోదా సాధ్యం కాదని స్పష్టం**

పార్లమెంట్ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ ప్రకటన

వివరాలు 3లో



### మహాకుంభమేళాలో హరీష్ రావు

- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం
- తెలంగాణ నుంచి పాల్గొన్న కీలక నేత హరీష్ రావే

03



### ఏపీ మంత్రులకు ర్యాంకులు

- టాప్ ర్యాంక్ ఎన్ఎండి ఫరూఖ్.. రెండో ర్యాంకులో జనసేన మంత్రి దుర్గేష్
- చంద్రబాబుకు ఆరో ర్యాంకు.. పవన్‌కు పదో ర్యాంకు.. లోకేష్‌కు 8వ ర్యాంకు
- టాప్ టెన్ లోనే ముగ్గురు జనసేన మంత్రులు.. బీజేపీ మంత్రి


03



### రూ.10 కోట్లకు బులియన్ వ్యాపారి టోకరా

- గోదావరిఖనిలో వందకు పైగా బాధితులు
- దుకాణాన్ని అమ్మి.. ఉడాయించిన వైనం
- ఖనిలో బాధితుల కన్నీరు

03






# విస్తరణకు వేళాయె



## ఎన్నాళ్ళో వేచిన తరుణం.. ఢిల్లీకి సీఎం రేవంత్

- ఆనందంలో ఆశావహులు.. కేబినెట్ విస్తరణపై చిగురించిన ఆశలు
- మూడు లేదా నాలుగు స్థానాల భర్తీకి ఛాన్స్
- శ్రీహరి, సుదర్శన్ రెడ్డికి ఖాయమన్న చర్చలు.. బంజారావర్గం నుండి మరొకరికి ఖాయమన్న చర్చలు
- ఆదిలాబాద్‌లో వివేక్, ప్రేమ్ సాగర్‌ల మధ్య తీవ్ర పోటీ
- హైకమాండ్ కోటాలో రాజగోపాల్ రెడ్డి ప్రయత్నాలు.. తనకు రంగారెడ్డి నుండి ఇవ్వాలంటున్న మల్ రెడ్డి
- నేడు ఏఐసీసీ నేతలతో విస్తరణపై చర్చించనున్న సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్

**విస్తరణకు వేళయిందా? ఎన్నాళ్ళో వేచిన తరుణం వచ్చేసిందా? కేబినెట్ భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి ఫిక్సయ్యారా? అన్ని స్థానాలు కాకున్నా.. ఖాళీల్లో కనీసం మూడు స్థానాల్లో భర్తీచేయాలని భావిస్తున్నారా? క్లియర్ గా ఉన్న స్థానాలకు సంబంధించి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ తీసుకుని ప్రమాణస్వీకారం చేయిస్తారా? ఏమో గుర్రం ఎగరావచ్చు. పరిణామాలు విస్తరణకు అనుకూలంగా ఉన్నాయి. అప్పాటైం ఆగయా అని ఆశావహులు ఆనందపడుతున్నారు.** - మహా, హైదరాబాద్

02



## భారీ సభలతో కాంగ్రెస్ స్థానిక భేరి

**మెదక్, సూర్యాపేటలో బహిరంగసభలు**

- ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయం
- రెండు సభలకు రాహుల్, ప్రియాంక, ఖర్గే
- స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చ.. రెండు, మూడు రోజుల్లో పీసీసీ కార్యవర్గం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- బీజేపీతో డీల్ కోసమే కేటీఆర్ ఢిల్లీ.. సీఎల్పీ భేటీ అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి పవర్ పాయింట్ ప్రజంటేషన్



**హైదరాబాద్,. మహా:** బిసి కులగణన, ఎస్సీవర్గీకరణ ఫార్ములాతో దేశవ్యాప్త ప్రశంసలందుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ఇదే ఊపుతో రెండు భారీ బహిరంగసభలు నిర్వహించాలని డిసైడ్ అయింది. ఫిబ్రవరి మాసంలోనే రెండు భారీ సభలు నిర్వహించబోతున్నామని, ఒకటి మెదక్ జిల్లాలో మరొకటి సూర్యాపేటలో నిర్వహించాలని భావిస్తున్నామని సభలకు సంబంధించి అధినాయకులను ఆహ్వానించేందుకు ఢిల్లీకి వెళ్తున్నామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించామని తెలిపారు.

మిగతా 2లో

### స్థానిక ఎన్నికల్లో సంపూర్ణ విజయాలు సాధించండి

**బీసీ కులగణన, ఎస్సీవర్గీకరణ ప్రజల్లోకి తీసుకెళ్ళండి**

- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం
- సమస్యలుంటే నాకు చెప్పండి.. లేదా హైకమాండ్ కు చెప్పండి
- బయట సమావేశాలు పెట్టి పార్టీకి నష్టం చేయకండి
- రాహుల్ ఆలోచనల ప్రకారం పనిచేయడం వల్లే నాకు ఈ పదవి
- తొలిసారి ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండండి.. తప్పుల కోసం బీఆర్ఎస్ కాసుకుంది
- పని చేస్తున్నా.. ప్రచారంలో విఫలమయ్యామన్న పలువురు ఎమ్మెల్యేలు
- గ్యాప్ ఉంది.. సరిదిద్దుకోండి దీపాదాస్ మున్షీ సూచన

02

## దేశంలో మనమే ఫస్ట్

**నాడు బీఆర్ఎస్ సంక్షేమాన్ని విస్మరించింది**


**ఇపుడు కాంగ్రెస్ చేస్తుంటే అసహనంతో దుష్ప్రచారం చేస్తోంది**

**బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఫైర్**

**హైదరాబాద్, మహా :** కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఉచిత బస్ సర్వీసు, రేషన్ కార్డు వంటి పథకాల కారణంగా ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "మా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్‌కు హీటుగా మారాయి. అందుకే వారు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రతిపక్ష ధోరణిని అవలంబిస్తున్నారు.

మిగతా 2లో





### కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ భేటీ

**ఢిల్లీ, మహా:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలో కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేకుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నేత రాహుల్‌తో సీఎం రేవంత్ బృందం భేటీ కానుంది.

## తెలంగాణకు రూ.176.5 కోట్లు కేంద్ర నిధులు

**కొత్త ప్రోత్సాహకాలతో సర్కారుకు ఊరట.. ఉత్తమ పనితీరుతో సాధించిన తెలంగాణ**

**హైదరాబాద్, మహా:** జాతీయ రోడ్డు రవాణా శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి సహాయం 2024 2025 పథకం" నిర్వహణలో కీలకమైన మైలురాళ్ళు సాధించినందుకు, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర సర్కార్ అదనపు ప్రోత్సాహక సహాయం అందించనుంది . తెలంగాణ రాష్ట్రం మైల్ స్టోన్ 1 మరియు మైల్ స్టోన్ 2 పథకాలలో 125 కోట్లు, 51.5 కోట్లు అర్హత సాధించిందని ప్రకటన విడుదల అయింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్ టాక్స్ కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత 50 కోట్లు గా ఉంది. మైల్స్టోన్ 2 లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగించడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ను పంపినది. ఈ పథకం కింద 75 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రయారిటీగా తీసుకున్నందుకు 31.5 కోట్లు అర్హత సాధించింది, 20 కోట్లు ప్రాధాన్యత లేని జిల్లాల కోసం. మొత్తం 50.5 కోట్లు ప్రోత్సాహకం అందిస్తుంది. దీంతో తెలంగాణకు ఊరట లభించనుంది.



# విస్తరణకు వేళాయె

## ఎన్నాళ్ళో వేచిన తరుణం.. ఢిల్లీకి సీఎం రేవంత్

- ఆనందంలో ఆశావహులు.. కేబినెట్ విస్తరణపై చిగురించిన ఆశలు
- మూడు లేదా నాలుగు స్థానాల భర్తీకి ఛాన్స్
- శ్రీహరి, సుదర్శన్ రెడ్డికి ఖాయమన్న చర్చలు.. బంజారావర్గం నుండి మరొకరికి ఖాయమన్న చర్చలు
- ఆదిలాబాద్‌లో వివేక్, ప్రేమ్ సాగర్‌ల మధ్య తీవ్ర పోటీ
- హైకమాండ్ కోటాలో రాజగోపాల్ రెడ్డి ప్రయత్నాలు.. తనకు రంగారెడ్డి నుండి ఇవ్వాలంటున్న మల్ రెడ్డి
- నేడు ఏఐసీసీ నేతలతో విస్తరణపై చర్చించనున్న సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్



**హైదరాబాద్, మహా:** విస్తరణకు వేళయిందా? ఎన్నాళ్ళో వేచిన తరుణం వచ్చేసిందా? కేబినెట్ భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి ఫిక్సయ్యారా? అన్ని స్థానాలు కాకున్నా.. ఖాళీల్లో కనీసం మూడు స్థానాల్లో భర్తీచేయాలని భావిస్తున్నారా? క్లియర్ గా ఉన్న స్థానాలకు సంబంధించి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ తీసుకుని ప్రమాణస్వీకారం చేయిస్తారా? ఏమో గుర్రం ఎగరావచ్చు. పరిణామాలు విస్తరణకు అనుకూలంగా ఉన్నాయి. అప్నా టైం ఆగయా అని ఆశావహులు ఆనందపడుతున్నారు. బిసి కులగణన, ఎస్సీవర్గీకరణ నివేదికల ఆమోదంతో కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయం చేయగలదని, అన్ని వర్గాల గొంతుకగా నిలవగలదన్న ఫీల్ గుడ్ వాతావరణం వచ్చినట్లు రాజకీయవర్గాలు సంబురపడుతున్నాయి. ఎమ్మెల్యేల భేటీ మంచి వాతావరణంలో జరగడంతో.. నేతల్లో సంతోషం వ్యక్తమవుతోంది. భేటీ ముగిసిన వెంటనే సీఎం, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్ళడంతో హైకమాండ్ తెలంగాణపై పూర్తి ఫోకస్ తో ఉన్నట్లు నేతలు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఈసారి భర్తీ పక్కా అన్న చర్చ జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు మంత్రులు లేరు. ఇన్ ఛార్జిమంత్రులే అన్నీ తామై భారం మోస్తున్నారు.

**పద్నాలుగు మాసాల తర్వాత**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసిన తర్వాత, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బిజీగాఉండడంతో కేబినెట్ విస్తరణ అంశం కొంతకాలం వెనక్కి పోయింది. అయితే, ఈ సమయంలో ఎవరైనా కేబినెట్ విస్తరణలో చోటు పొందేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నప్పటికీ, ఈ విషయంపై ఇటీవల తాజా పర్యవేక్షణలు జోరుగా సాగుతున్నాయి. గతంలో ఎన్నో అంచనాలు, ఊహాగానాల తర్వాత, గురువారం జరిగిన సీఎల్పీ సమావేశంలో తెలంగాణ ఇంచార్జ్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఇతర నాయకులు ఈ అంశంపై గడిచిన కొద్ద నెలలలో మౌనంగా ఉన్న విషయం మీద స్పష్టత తీసుకొచ్చారు. సమావేశంలో కేబినెట్ విస్తరణ గురించి సుదీర్ఘ చర్చలు జరిగాయని తెలుస్తోంది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఆయా జిల్లాల్లో ఆశావాహుల జాబితాను ఇన్ ఛార్జి మున్షీ సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో, ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, రాహుల్ గాంధీతో ఈ విషయంపై చర్చలు జరగవచ్చని భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో తగిన నిర్ణయం తీసుకుని, కేబినెట్ విస్తరణకు సంబంధించిన జాబితాను ప్రకటన చేసేందుకు సమయం దక్కే అవకాశం ఉందని ఆశావహుల అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**ఆనందమానంద మాయే**

గత కొంతకాలంగా కేబినెట్ విస్తరణలో తమకు చోటు దక్కుతుందని నమ్మకంగా ఎదురు చూస్తున్న నేతలు ప్రస్తుతం సంబరపడిపోతున్నారు. "ఇంతకాలంగా ఎదురుచూసినప్పుడే ఇదే సమయం, ఇప్పుడు మాకు కేబినెట్ లో స్థానం దక్కుతుంది" అని వారు తమ అనుచరులతో ఉత్సాహంగా మాట్లాడుతున్నారు. అందుకు తోడు, ఈ మేరకు అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉన్నందున, కేబినెట్ విస్తరణ అంశంపై మరింత అనుమానాలు, అంచనాలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం, అన్ని రాజకీయ వర్గాలు ఈ కేబినెట్ విస్తరణను అత్యంత ఆసక్తిగా పరిశీలిస్తున్నాయి.

**వీరికే పదవులు**

కేబినెట్ విస్తరణ ఎపుడు జరిగినా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి, నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బెర్త్ లు ఖాయమన్న ప్రచారం ఉంది. మైనారిటీలకు సంబంధించి ప్రస్తుతం ఒక్క నామినేటెడ్ ఎమ్మెల్సీ మాత్రమే ఉండగా, ఇతర నేతలు కూడా ప్రయత్నాల్లో ఉన్నారు. బంజారా నేతలకు కూడా ఒక బెర్త్ ఖాయమన్న చర్చ ఉంది. వరంగల్ జిల్లా నుండి రామచంద్రనాయక్, నల్లగొండ జిల్లా నుండి బాలూనాయక్ ప్రదానంగా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుండి దానం నాగేందర్ పేరు గతంలో ప్రచారం జరిగినా, తాజా వివాదాలు, వివాదాస్పద ప్రకటనల నేపథ్యంలో తాత్కాలికంగా పక్కకు వెళ్ళిపోయినట్లు తెలిసింది. దీనికితోడు సుప్రీంలో ప్రస్తుతం కీలకవాదనలు జరుగుతున్న నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఇప్పటికిపుడు ఛాన్స్ ఉండకపోవొచ్చని తెలుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఇతర ఖాళీలు భర్తీచేసే అవకాశాలున్నాయి. ఆదిలాబాద్ జిల్లా నుండి వివేక్, ప్రేమ్ సాగర్ రావు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ జిల్లా నుండి వెడ్మబొజ్జు కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు. ప్రస్తుతం జిల్లా భారాన్ని ఇన్ ఛార్జి మంత్రిగా సీతక్క మోస్తున్నారు. ఇప్పటికిపుడు ఆదిలాబాద్ కోటాలో కీలకనేతకు పట్టం కడతారా? లేక హైదరాబాద్ , ఆదిలాబాద్ ఒకేసారి భర్తీచేస్తారా? అన్న అంశంపై త్వరలో స్పష్టత రానుంది. ప్రస్తుతం మాల సామాజికవర్గం నుండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వెలమ సామాజికవర్గం నుండి జూపల్లి క్రిష్ణారావు మంత్రులుగా ఉన్నారు. అయితే ఉమ్మడి జిల్లా పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

### హైకమాండ్ కోటాలో....

**గతంలో హైకమాండ్ హామీనిచ్చినట్లు తనకు కేబినెట్ అవకాశం ఇవ్వాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా నుండి లేదా సిటీ కోటా నుండి గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా తనకు ఛాన్స్ ఇవ్వాలని మల్ రెడ్డి రంగారెడ్డి కోరుతున్నారు. బిసి కోటాలో బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ కూడా మంత్రి పదవులు ఆశిస్తున్నారు. నిజామాబాద్ నుండి మదన్ మోహన్ కూడా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు బెర్త్ లను బిఆర్ఎస్ నుండి వచ్చిన ఎమ్మెల్యేలకు ఇవ్వాలన్న ఆలోచనలు కూడా సాగుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ లో బిఆర్ఎస్ కోటాలో ఒక బెర్త్ రిజర్వ్ చేసి పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయ వ్యూహాలు, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ సాగుతోంది. అయితే ఆశావహులు మాత్రం ఇపుడు కాకుంటే ఇంకెప్పుడు అని ప్రయత్నాలు తీవ్రం చేస్తున్నారు.**

# సీఎం రేవంత్‌రెడ్డికి డబ్ల్యూఈఎఫ్ ప్రశంసలు

## అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు భేష్


**మహా, హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రత్యేకంగా అభినందించింది. రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించింది. నగర రవాణా సౌకర్యాలు, న్యాయపూర్వక ఆర్థిక వృద్ధి వంటి అత్యవసరమైన గ్లోబల్ అంశాలపై ఆయన చూపిన దృష్టి, లోతైన అవగాహన, విశ్వవ్యాప్త లక్ష్యాలపై స్పష్టమైన ఆలోచనలతో ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని డబ్ల్యూఈఎఫ్ తన అధికారిక లేఖ పత్రంలో ప్రశంసించింది. రేవంత్ రెడ్డి సుదూరదృష్టిని, సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది.

**పెట్టుబడులకు ప్రోత్సాహం**

ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగున్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయబద్ధంగా ప్రజలందరికీ చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యూఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది. రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా మారుతుందన్న రేవంత్ మాటలు రాష్ట్రంలో పెట్టుబడుదారులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొంది.

**కలిసి పనిచేయడానికి సిద్ధం**

రేవంత్ రెడ్డి ఆశయ సాధనకు, భవిష్యత్తు ప్రణాళికల అమలుకు మీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి మేము ఎదురుచూస్తున్నామని డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది. కాగా తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి, ప్రణాళికలకు, నూతన ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమ విధానాలు, అభివృద్ధి పథకాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం పట్ల కాంగ్రెస్ వర్గాలు హర్షాతీరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.



# పీసీసీ చీఫ్‌తో అల్లు అర్జున్ మామ భేటీ

**మహా, హైదరాబాద్ :** టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో కాంగ్రెస్ నేత, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి గురువారం భేటీ అయ్యారు. వారిద్దరూ ఏ అంశాలపై చర్చించారన్న దానిపై వివరాలు వెల్లడి కాలేదు. అల్లు అర్జున్ అరెస్టు ఎపిసోడ్ తర్వాతా చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్ కు రెండోసారి వెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇదిలా ఉంటే.. కాగా 'పుష్ప 2' సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ లో జరిగిన ఘటన లో రేవతి అనే మహిళ మృచెందడం..ఆమె కుమారుడు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడటం.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై సీరియస్ స్పందించడం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో డిసెంబర్ 24న అల్లు అర్జున్ మామ, కాంగ్రె పార్టీ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్ కు వెళ్లారు. ఈ సమయంలో ఆయన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిసేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె చంద్రశేఖర్ రెడ్డి ఆమెతో మాట్లాడకుండానే వెనుతిరిగారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి మహేష్‌కుమార్ గౌడ్‌ను కలవడం చర్చనీయాంశంగా మారింది.

# దేశంలో మనమే ఫస్ట్

(మొదటిపేజీ తరువాయి)


ప్రజల కోసం పనిచేయాల్సిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం విమర్శలు చేయడానికే పరిమితమవుతోంది" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇంటి ఇంటికి తిరిగి మేము కులగణన సర్వే పూర్తి చేశాం. కానీ ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ గతంలో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. ఇప్పుడు మేము చేస్తున్న అభివృద్ధిని చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు" అని సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని, అందుకే అధిక సంఖ్యలో పార్టీకి చేరుతున్నారని మంత్రి అన్నారు. "ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. మా పాలనలో తెలంగాణ ప్రజలు న్యాయమైన అవకాశాలు పొందుతున్నారు. ప్రజా సంక్షేమానికి అంకితమై పనిచేసే మన ప్రభుత్వం, ప్రతిపక్షాలకు పెద్ద సమస్యగా మారింది. అందుకే వారు తట్టుకోలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. మా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ ప్రతిపక్షాలు అసత్య ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ విషయంలో ప్రజలు మేలుకొని, వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నాను" అని మంత్రి సీతక్క అన్నారు. కార్యక్రమంలో బోథ్ ఇన్ ఛార్జి ఆడె గజేందర్, సీనియర్ నాయకులు వేణుగోపాల చారి పాల్గొన్నారు.

# దేశంలో మనమే ఫస్ట్

(మొదటిపేజీ తరువాయి)

కానీ ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటున్నారు. వారు కాంగ్రెస్ పాలనపై విశ్వాసం పెంచుకుంటున్నారు" అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన చేపట్టిన విషయాన్ని మంత్రి సీతక్క ప్రస్తావించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ కులగణనపై ఏ చర్యలు తీసుకోలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతంగా ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లింది.

# భారీ సభలతో కాంగ్రెస్ స్థానిక భేరి



(మొదటిపేజీ తరువాయి)

పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నారని ఆయన వివరించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించామన్న మహేశ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించామని తెలిపారు. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నామన్న ఆయన ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కొందరు ఎమ్మెల్యేలతో ముఖాముఖి మాట్లాడారని, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్చించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశామన్నారు. స్వాతంత్ర్యం తరువాత ఏ రాష్ట్రము లో లేని విధంగా కుల గణన సర్వే చేశామన్నారు. 90 శాతానికి పైగా తలుపులు తట్టామని, కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనమైన కార్యక్రమం బీసీ, గణన, ఎస్సీ వర్గీకరణ ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని సూచించామన్నారు. పీసీసీ కార్యవర్గ ఏర్పాటు చర్చించామని, రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కుల గణన, వర్గీకరణ గురించి ఆర్థిక మంత్రి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారన్నారు. వాస్తవాలు చెప్పి.. అవాస్తవాలు చెప్పే ప్రతి పక్షాల నోరు మూయించే విధంగా ప్రజల్లోకి తీసెకెళ్లాలని సూచనలు చేసామన్నారు.

**బిజెపితో డీల్ కోసమే కేటీఆర్ ఢిల్లీ**

కెసీఆర్ కేటీఆర్ ప్రజల తిరస్కరణ కు గురి అయిన నేతలని, బీజేపీ తో లోపాయికారీ బంధం ను బలోపేతం చేసుకోవడానికి కేటీఆర్ డిల్లీకి వెళ్లినట్లు తమకు అనుమానం ఉందని టీపీసీసీ చీఫ్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల కు నోటీసుల పై లీగల్ ఒపీనియన్ తీసుకుంటామన్నారు. "భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి సారిగా అఫీషియల్ డాక్యుమెంట్‌ను ప్రజల ముందు అసెంబ్లీ ద్వారా ఉంచడం జరిగింది. దీంట్లో ఊహజనితంగా వాస్తవాలు తెలియక బీసీ సంఘాల్ని, బీసీ నాయకులను తప్పుదోవ పట్టించే విధంగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారు. వాస్తవాలతో ప్రజలకు వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనమైన కార్యక్రమాన్ని వివరించాలని శాసన సభ్యులకు సూచించడం జరిగింది. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నటువంటి ఎస్సీ వర్గీకరణ కూడా ఎంత నిజాయితీగా చేశామో ప్రజలవద్దకు తీసుకువెళ్లాల్సిందిగా శాసనసభ్యులకు సూచించడం జరిగిందన్నారు.

**నాలుగుగంటల పాటు సీఎల్పీ భేటీ**

సీఎల్పీ సమావేశం నాలుగుగంటలకు పైగా సాగింది. రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై కులగణనపై, ఎస్సీవర్గీకరణపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎమ్మెల్యేలకు వాస్తవాలు తెలియాలని, అపోహలు, అర్ధసత్యాలు లేకుండా సమగ్ర అవగాహన కలిగించేలా భేటీ నిర్వహించారు. ఈ భేటీ అనంతరం అత్యంత ఉల్లాస వాతావరణం నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి,. ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ, పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు కూడా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించారు. సీఎం, భట్టి ప్రసంగాలు, ప్రజంటేషన్లతో ఎమ్మెల్యేలకు పూర్తి అవగాహన ఏర్పడింది.

# స్థానిక ఎన్నికల్లో సంపూర్ణ విజయాలు సాధించండి

## బీసీ కులగణన, ఎస్సీవర్గీకరణ ప్రజల్లోకి తీసుకెళ్ళండి

- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం
- సమస్యలుంటే నాకు చెప్పండి.. లేదా హైకమాండ్ కు చెప్పండి
- బయట సమావేశాలు పెట్టి పార్టీకి నష్టం చేయకండి
- రాహుల్ ఆలోచనల ప్రకారం పనిచేయడం వల్లే నాకు ఈ పదవి
- తొలిసారి ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండండి.. తప్పుల కోసం బీఆర్ఎస్ కాసుకుని పనిచేస్తున్నా.. ప్రచారంలో విఫలమయ్యామన్న పలువురు ఎమ్మెల్యేలు
- గ్యాప్ ఉంది.. సరిదిద్దుకోండి దీపాదాస్ మున్షీ సూచన



**మహా, హైదరాబాద్ :** బీసీ కులగణన, ఎస్సీవర్గీకరణ పై తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని, ఈ రెండింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై కీలకంగా చర్చించారు. ఈ రెండు చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. అంతేకాదు త్వరలో రెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. ఈ సభలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే , అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌ల ఎన్నికలను ఏకగ్రీవం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. . పంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల విషయమై నిధుల మంజూరుకు మంత్రులను కలవాలని సీఎం సూచించారు. అలాగే బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. 90శాతానికి పైగా స్థానిక స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఎవరికైనా అపోహలు ఉంటే మంత్రులకు చెప్పాలని, లేకుంటే తనకు చెప్పాలని, ఇక్కడా చెప్పలేని పరిస్థితి ఉంటే రాహుల్ గాంధీకి చెప్పాలన్నారు. కానీ బయట సమావేశాలు పెట్టి, బయట మాట్లాడి పార్టీకి నష్టం చేయవద్దన్నారు.

**క్రమశిక్షణగా ఉండండి**

క్రమశిక్షణగా ఉండాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ సూచించారు. అధికార ఎమ్మెల్యేలు ఎక్కడ దొరుకుతారా అని బీఆర్ఎస్ నేతలు ఎదురు చూస్తున్నారని అన్నారు. పార్టీ పరంగా ఎక్కువ మంది బీసీలకు రిజర్వేషన్లు ఇద్దామని, జనరల్ స్థానాల్లో సైతం బీసీలకు టికెట్లు ఇవ్వాలని సీఎం సూచించారు. ఇకపై రెండు నెలలకి ఒకసారి సీఎల్పీ సమావేశం నిర్వహిస్తామన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడం వల్లే తనకు ఈ పదవి వచ్చిందని, నాయకుడి మనసెరిగి పని చేయాలని అన్నారు.

**గ్యాప్ ఉంది.. సరిదిద్దుకోండి- దీపాదాస్ మున్షీ**

మంత్రులకు, ఎమ్మెల్యేలకు మధ్య గ్యాప్ ఉందని, ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు మధ్య కూడా గ్యాప్ ఉందని ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. దీనిని సరిదిద్దుకోవాలని ఆమె మంత్రులకు, ఎమ్మెల్యేలకు సూచించారు. సమస్యలుంటే నాలుగు గోడల మధ్య మాట్లాడుకోవాలన్నారు.

**మల్లన్నకు షోకాజ్ నోటీసులు -పీసీసీ చీఫ్**

పార్టీ లైన్ దాటి మాట్లాడిన తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నామని, పలుమార్లు చెప్పినా పార్టీ లైన్ కి వ్యతిరేకంగా మల్లన్న మాట్లాడారని పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. పార్టీ ఫస్ట్, పర్సన్ సెకండ్ అని మహేష్ గౌడ్ అన్నారు.

**ఫిరాయింపు ఎమ్మెల్యేల గైర్హాజరు**

ఇదిలా ఉండగా.. ఈ సీఎల్పీ సమావేశానికి రావాలని పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలకు కూడా ఆహ్వానం వెళ్లింది. అయితే.. అనూహ్యంగా వారు చివరి నిమిషంలో గైర్హాజరు అయ్యారు. ఫిరాయింపు కేసు అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉండటంతో హాజరు కావొద్దని నిర్ణయించుకున్నారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.. ఇది అత్యంత కీలకమైన శాసన సభ పక్ష సమావేశమని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై కీలక సూచనలు సీఎం చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నిక విషయంలో ఎమ్మెల్యేలకే బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. సమస్యలు, ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఈ సమావేశంలో ఆవేదన చెప్పుకున్నారని అన్నారు.



# కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్

## కొండపర్తిలో వెల్లివిరుస్తున్న సంతోషం

**వరంగల్, మహా :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామం ను దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడి భవనాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై తో పాటు గ్రామంలోని 79 బిపిఎల్ గృహాలు , 370 మంది జనాభా కు జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యయసాయం చేసుకొనుటకు ప్రతి 10 ఎకరాల వ్యవసాయ భూమి కి ఒక బోర్ చొప్పున మౌలిక వసతులు కలించనున్నారు. ఈ నిర్ణయంపై కొండపర్తి గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.


# ఏపీ మంత్రులకు ర్యాంకులు

## టాప్ ర్యాంక్ ఎన్ఎండి ఫరూఖ్.. రెండో ర్యాంకులో జనసేన మంత్రి దుర్గేష్

### చంద్రబాబు కు ఆరో ర్యాంకు.. పవన్ కు పదో ర్యాంకు.. లోకేష్ కు 8వ ర్యాంకు
### టాప్ టెన్ లోనే ముగ్గురు జనసేన మంత్రులు.. బీజేపీ మంత్రి


**అమరావతి, మహా:** ఏపీ కేబినెట్ భేటీ అనంతరం.. ఫైల్స్ క్లియరెన్స్ ప్రధాన ప్రాతిపదికగా రాష్ట్ర మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు వివరించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. స్లోగా ఉంటే కుదరదని.. మొదటి ఆరు నెలలు ఫర్వాలేదు.. ఇక ఊరుకోనని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఫైల్స్ వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. కాగా, ఈ ఫైల్స్ క్లియరెన్స్‌లో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉంటే.. చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారన్నారు.


ఎన్ఎండీ ఫరూఖ్ (1) | కందుల దుర్గేష్ (2) | కొండపల్లి శ్రీనివాస్ (3) | నాదెండ్ల మనోహర్ (4) | డోలా బాల వీరాంజనేయులు (5)


సీఎం చంద్రబాబు (6) | సత్యకుమార్ (7) | నారా లోకేష్ (8) | బీసీ జనార్థన్ రెడ్డి (9)


పవన్ కల్యాణ్ (10) | సవిత (11) | కొల్లు రవీంద్ర (12) | గొట్టిపాటి రవికుమార్ (13)


నారాయణ (14) | టీజీ భరత్ (15) | ఆనం రాంనారాయణరెడ్డి (16) | అచ్చెన్నాయుడు (17)


రాంప్రసాద్ రెడ్డి (18) | గుమ్మడి సంధ్యారాణి (19) | వంగలపూడి అనిత (20) | అనగాని సత్యప్రసాద్ (21)


నిమ్మల రామానాయుడు (22) | కొలుసు పార్థసారధి (23) | పయ్యావుల కేశవ్ (24) | వాసంశెట్టి సుభాష్ (25)

# పాలమూరు-రంగారెడ్డికి కేంద్రం షాక్

## జాతీయహోదా సాధ్యం కాదని స్పష్టం

### పార్లమెంట్ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ ప్రకటన



**ఢిల్లీ, మహా:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభం అయినప్పటి నుంచి.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలనే డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం బలంగా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే పలుమార్లు జాతీయ హోదా కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నించారు. ఈ క్రమంలో రాష్ట్రం చేసిన విజ్ఞప్తిపై ఈ రోజు కేంద్ర ప్రభుత్వం స్పందించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం ప్రస్తుతం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ప్రాజెక్టు సాంకేతిక, ఆర్థిక మదింపు చేయకుండా.. జాతీయ హోదా సాధ్యం కాదని కేంద్రం చెప్పుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ఈ విషయాన్ని తేల్చిచెప్పింది. ఎంపీ బలరాం నాయక్ అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో గురువారం కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ టెక్నో ఎకనామిక్ అప్రైజల్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. అలాగే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అడ్వైజరీ కమిటీ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్ అనుమతుల కోసం 2022 సెప్టెంబర్‌లో తెలంగాణ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెలంగాణ కృష్ణా నదీ జలాలపై తలపెట్టిందని అన్నారు. కృష్ణా నది జలాల కేటాయింపు వివాదాలను పరిష్కరించే బాధ్యతను కేడబ్ల్యూడీటీ 2 (బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్)కు అప్పగించామని, ఇప్పుడు ఈ అంశం న్యాయస్థానం (ట్రిబ్యునల్) పరిశీలనలో ఉందని వివరించారు. అలాగే ఈ ప్రాజెక్టు అనుమతులకు ఇంటర్ స్టేట్ సమస్యలు అడ్డంకిగా ఉన్నాయని తెలిపారు. న్యాయవివాదాలు, నీటి కేటాయింపుల అంశం తేలకుండా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ స్కీంకు టెక్నో ఎకనామికల్ అనుమతులు ఇవ్వలేమని.. అది తేలితేగాని ప్రాజెక్టుకు నేషనల్ స్టేటస్ ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకోలేమని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసినట్లయింది.

**కేంద్రం సహకరిస్తేనే ముందడుగు**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కరివెన వద్ద నిర్మించాలని తలపెట్టారు. ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2015లో శంకుస్థాపన చేశారు. జూరాల ప్రాజెక్టు వద్ద కృష్ణా నది నుంచి 70 టీఎంసీల వరద నీటిని ఎత్తి పోయడం ఈ ప్రాజెక్టు ముఖ్య లక్ష్యం. దీని ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలకు, రంగారెడ్డి జిల్లాలో 2.7 లక్షల ఎకరాలకు, నల్లగొండ జిల్లాలో 0.3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరు, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, వికారాబాదు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యాలతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. 2013 నాటికి ప్రాజెక్టులో పూర్తయిన భాగాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ వద్ద ప్రారంభించిన కేసీఆర్ దాన్ని జాతికి అంకితం చేశారు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిర్మాణం కావాలంటే కేంద్రం నిధులు కేటాయించాల్సి ఉంది. ఇపుడు కేంద్రం సహకరించలేమని స్పష్టం చేసింది.

# రూ.10 కోట్లకు బులియన్ వ్యాపారి టోకరా

## గోదావరిఖనిలో వందకుపైగా బాధితులు

### దుకాణాన్ని అమ్మి ఉడాయించిన వైనం.. ఖనిలో బాధితుల కన్నీరు



**గోదావరిఖని, మహా:** రూ.10 కోట్లకు టోకరా పెట్టి.. బులియన్ వ్యాపారి పరారైన ఉదంతం పెద్దపల్లి జిల్లాలో సంచలనం రేపింది.. ఏకంగా దుకాణాన్ని అమ్మి ఉడాయించిన వ్యాపారి తీరుతో పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో బాధితులు గొల్లుమంటున్నారు. నమ్మకంగా వ్యాపారాలు చేయడం... ఆ నమ్మకాన్ని అడ్డం పెట్టుకొని అప్పులు చేయడం.. ఆ తర్వాత కోట్ల రూపాయలతో ఉడాయించడం ప్రస్తుత కాలంలో సాధారణమైంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో గత 35ఏళ్లుగా బులియన్ మార్కెట్ ప్రముఖ బులియన్ వ్యాపారి 10కోట్ల రూపాయలతో పరారైన ఉదంతం చర్చకు దారితీసింది. 35 ఏళ్ల క్రితం మహారాష్ట్ర ప్రాంతం నుండి ఇక్కడికి బతుకుదెరువుకు వచ్చిన సదరు వ్యాపారి బులియన్ మార్కెట్ రంగంలో ప్రముఖంగా ఎదిగాడు. గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ బులియన్ వ్యాపారి బంధువైన సదరు బంగారం దుకాణం కొంతకాలంగా నష్టాలను చవి చూస్తూ అప్పులకు గురైనట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే సదరు వ్యాపారి తనకు సంబంధించిన దుకాణ సముదాయాలను అమ్మకానికి పెట్టినట్లుగా చెబుతున్నారు. సదరు బులియన్ వ్యాపారి ఐదు రోజుల క్రితమే పట్టణం విడిచి వెళ్లిపోయాడన్న విషయం గురువారం బయటకుపొక్కింది. దీంతో ఒక్కొక్కరుగా సదరు బులియన్ వ్యాపారికి అప్పులిచ్చిన బాధితులు, పెళ్లిళ్లు ఇతరత్రా కార్యక్రమాలకు నగలు చేసేందుకు డబ్బులు ఇచ్చిన బాధితులకు తెలియడంతో అంతా కూడా గోదావరిఖని పట్టణం లక్ష్మీనగర్‌లోని బులియన్ మార్కెట్లోకి చేరుకోవడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

# మహాకుంభమేళాలో హరీష్ రావు

## త్రివేణి సంగమంలో పుణ్యస్నానం

### తెలంగాణ నుంచి పాల్గొన్న కీలక నేత హరీష్ రావే



**మహా:** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళాలో మాజీమంత్రి హరీష్ రావు దంపతులు పాల్గొన్నారు. గంగా, యమున, సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించారు. తెలంగాణ నుండి ఇప్పటివరకు కుంభమేళాలో పాల్గొన్న కీలక నేత హరీష్ రావే. మహా కుంభమేళాకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. ప్రతీరోజూ కోట్లాదిప్రజలు పవిత్రస్నానాలు ఆచరిస్తున్నారు.

# కవితా పోటీలో విజేతలు వీరే

**హైదరాబాద్:** కణిక సాహిత్యం సామాజిక సేవ విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితలు పోటీలో నిర్వాహకులు, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈవారం మగువా..ఓ మగువా! "మాంగళ్య బంధం" కవితల పోటీలో ప్రథమ స్థానంలో పులిమి పద్మావతి, ద్వితీయ స్థానంలో గంగాధర్ వనపర్తి,తృతీయ స్థానంలో ఈటకోట ఏడుకొండలు, కొలచన విజయ భారతి, ఈ వారం విజేతలుగా నిలిచారని రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. రమాదేవి మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం తెలుగు బాషను మన తెలుగు బాషను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి మీద ఉందని తెలుగు భాష అభివృద్ధి కి ప్రతిఒక్కరు తమ వంతుగా కృషి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గా నరేందర్ రెడ్డి కి ఈ రోజు బి ఫామ్ అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. తదితరులు



# కేసీఆర్ పై కక్షతో జలధారను ఎండబెడుతున్నారు

## ఎమ్మెల్సీ కవిత ఆరోపణ

**హైదరాబాద్, మహా:** వేసవి రాకముందే గోదారిని ఎడారి చేశారంటూ రేవంత్ సర్కార్ పై ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్షలో భాగంగా సజీవజలధారను వట్టిబోయేలా చేశారంటూ విమర్శించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ వహిస్తున్న నిర్లక్ష్యంపై మండిపడ్డారు. మేడిగడ్డ నుంచి ధర్మపురి వరకు వంద కి.మీ. పొడవునా గోదావరిని బీఆర్ఎస్ ప్రభుత్వం సజీవ జలధారగా మార్చిందని గుర్తు చేశారు. మండే ఎండాకాలంలోనూ నిండు కుండలా కలకళలాడేలా చేసిందన్నారు. కానీ కేసీఆర్ పై కక్షతో కాళేశ్వరం బ్యారేజీలను కాంగ్రెస్ సర్కారు ఎండబెట్టిందని మండిపడ్డారు. 2014కు ముందులా ఫిబ్రవరిలోనే గోదావరి పట్టిపోయి ఎడారిని తలపిస్తోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇప్పుడే ఇట్లా ఉంటే.. ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఇంకెంత దారుణంగా మారుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. తలాపునే గోదావరి ఉన్నా, గుక్కెడు నీటి కోసం మళ్లీ అరిగోస పడే రోజులను కాంగ్రెస్ ప్రభుత్వం 'గ్యారెంటీ'గా తెచ్చిందని విమర్శించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి డబ్ల్యూఈఎఫ్ ప్రశంసలు

## అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు భేష్

**మహా, హైదరాబాద్:**



సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రత్యేకంగా అభినందించింది. రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించింది. నగర రవాణా సౌకర్యాలు, న్యాయపూర్వక ఆర్థిక వృద్ధి వంటి అత్యవసరమైన గ్లోబల్ అంశాలపై ఆయన చూపిన దృష్టి, లోతైన అవగాహన, విశ్వవ్యాప్త లక్ష్యాలపై స్పష్టమైన ఆలోచనలతో ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని డబ్ల్యూఈఎఫ్ తన అధికారిక లేఖ పత్రంలో ప్రశంసించింది. రేవంత్ రెడ్డి సుదూరదృష్టిని, సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది.

**పెట్టుబడులకు ప్రోత్సాహం**

ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగున్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయబద్ధంగా ప్రజలందరికీ చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యూఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది. రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా మారుతుందన్న రేవంత్ మాటలు రాష్ట్రంలో పెట్టుబడుదారులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొంది.

**కలిసి పనిచేయడానికి సిద్ధం**

రేవంత్ రెడ్డి ఆశయ సాధనకు, భవిష్యత్తు ప్రణాళికల అమలుకు మీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి మేము ఎదురుచూస్తున్నామని డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది. కాగా తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి, ప్రణాళికలకు, నూతన ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమ విధానాలు, అభివృద్ధి పథకాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం పట్ల కాంగ్రెస్ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.

# కుటుంబం ఊహించని అతిథి

## వేకువ జామునే ఇంటి తలుపు కొట్టిన కలెక్టర్




**మహా:** 10వ తరగతి విద్యార్థి ఇంటికి వెళ్లి తెల్లవారుజామున నిద్రలేపిన యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు. భరత్ చంద్ర చారి అంటూ విద్యార్థిని పిలుచుకుంటూ విద్యార్థి ఇంటికి వెళ్లిన కలెక్టర్ నేను జిల్లా కలెక్టర్ ని వచ్చాను ఎలా చదువుతున్నారు అంటూ విద్యార్థి, తల్లిదండ్రులతో ముచ్చటించారు. కలెక్టర్ స్వయంగా ఇంటికి రావటం నమ్మలేక పోతున్నామంటూ కుటుంబ సభ్యుల ఆనందంటు ఉబ్బి తబ్బిబ్బయ్యారు. సర్ మాటలతో ఆత్మ విశ్వాసం పెరిగిందని బాగా చదివి పోలీస్ ఆఫీసర్ అవుతానని ధీమాగా చెప్పిన విద్యార్థి . కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు కుటుంబ ఇబ్బందులను గమనించి ఆర్థిక సహాయం చేశారు. విద్యార్థికి నా సొంత ఖర్చులతో పదవ తరగతి ఎగ్జామ్స్ వరకు ప్రతి నెల 5000 వేలు ఇస్తా అని హామీ. ఫిబ్రవరి నెల 5000 రూపాయలు విద్యార్థి కి ఇచ్చిన కలెక్టర్. విద్యార్థికి చదవడానికి ఒక చైర్, రైటింగ్ పాడ్ గిఫ్ట్ గా కూడ ఇచ్చారు. 10 వ తరగతి విద్యార్థికి మైలురాయి అంటూ గుర్తుచేసిన కలెక్టర్ హనుమంతరావు.

EDITORIAL సంపాదకీయం

# బైఔట్‌తో అమెరికాలో సరికొత్త సంప్రదాయం

ప్రభుత్వంలో అనవసర ఖర్చులను తగ్గించే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాల్లో బైఔట్ ఒకటి. ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన బైఔట్ ప్యాకేజీ ఆమెరికాలో సత్ఫలితానిస్తోంది. దాదాపు 40వేల మంది ఉద్యోగులు తమ కొలువులకు రాజీనామా చేసేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. బైఔట్ ప్రకారం ఉద్యోగం వదులుకునేవారికి సెప్టెంబరు వరకు వేతనం చెల్లిస్తారు. మొదట్లో సీఐఏ బైఔట్ పరిధిలోకి లేకపోయినా ఇప్పుడు ఆ విభాగం ఉద్యోగులను కూడా చేర్చారు. ఈ బైఔట్ ప్రకారం ఉద్యోగులు తమ కొలువులకు రాజీనామా చేస్తే సెప్టెంబరు వరకు పనిలేకుండా వేతనంతోపాటు పలు రకాల ప్రయోజనాలు కల్పిస్తారు. ఈ మేరకు ది ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ ఓఎమ్‌సీ దాదాపు 20లక్షల మంది ఉద్యోగులకు మెయిల్ పంపించింది. ఫిబ్రవరి 6లోపు నిర్ణయం తీసుకోవాలని అందులో పేర్కొంది. బైఅవుట్‌ను తిరస్కరించేవారి ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని కూడా హెచ్చరించింది. ఓఎమ్‌సీ మెయిల్ పంపించిన నేపథ్యంలోనే 40వేల మంది ఉద్యోగులు రాజీనామా చేసేందుకు అంగీకరించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో ఇది 2శాతం లోపేనని తెలిపాయి. అయితే ట్రంప్ కార్యవర్గం 2 లక్షల మంది ఉద్యోగులు బైఔట్‌ను ఎంచుకుంటారని అంచనా వేసింది. బైఔట్‌ను ఎంచుకోకుంటే భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. మొదట్లో గూఢచర్య సంస్థ సీఐఏను బైఔట్‌లో చేర్చలేదు. తాజాగా సీఐఏ ఉద్యోగులకు కూడా బైఔట్ వర్తిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ తమ ఉద్యోగులకు అంతర్గతంగా సందేశాలు పంపారు. బైఔట్‌ను అమెరికా ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఆ ఆఫర్‌ను ఎంచుకోవద్దని ఉద్యోగులకు సూచిస్తున్నాయి. బైఅవుట్ చట్టబద్ధతపై ఉద్యోగ సంఘాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. బైఅవుట్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికా ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మసాచుసెట్స్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గతేడాది చివరినాటికి అమెరికాలో 30లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని అంచనా. 2శాతం మంది ఉద్యోగులు బైఅవుట్‌ను ఎంచుకున్నా ప్రభుత్వ పాలన, ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్న చర్చ సర్వత్రా జరుగుతోంది.




### ఇక గుండె జబ్బులకు సర్జరీ అవసరం లేదు..

# ప్రపంచంలోనే స్మాలెస్ట్ హార్ట్ పంప్

ఈ రోజుల్లో గుండె పోటుతో కుప్పకూలిపోతున్న మనుషుల ప్రాణాలను టెక్నాలజీ సమర్థవంతంగా రక్షిస్తోంది. పెరిగిపోతున్న గుండె జబ్బుల మధ్య, గుండెను కాపాడే సరికొత్త వైద్య పరికరాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫౌంటెన్ పెన్ను సైజులో ఉండే ఒక చిన్న హార్ట్ పంపు, (Heart Pump) బలహీనమైన గుండెలకు ఇప్పుడు నిజంగానే ఒక వరంలా మారింది. ఇంపెల్లా 5.5 (Impella 5.5) అనే ఈ డివైజ్ ఇప్పటికే ఎంతోమంది పెద్దల ప్రాణాలను కాపాడింది. ఇప్పుడు పిల్లల కోసం కూడా వాడేందుకు FDA అనుమతి లభించడంతో గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారి రోగులకు కొత్త ఆశలు చిగురించాయి.

ఇంపెల్లా సహాయంతో ప్రాణాలు నిలబెట్టుకున్న వారిలో 21 ఏళ్ల కత్రీనా పెన్నీ ఒకరు. పుట్టుకతోనే గుండె లోపాలతో బాధపడిన ఆమెకు 19 ఏళ్ల వయసులో గుండె మార్పిడి శస్త్రచికిత్స (Heart transplant) జరిగింది. కానీ దురదృష్టవశాత్తు, రెండేళ్లకే ఆమె కొత్త గుండె కూడా పనిచేయడం ఆగిపోయింది. ఆ సమయంలో, ఇంపెల్లా అనే ఈ చిన్న పంపు ద్వారానే ఆమె గుండె ఐదు వారాలపాటు పని చేసింది. మళ్లీ డాక్టర్లు మరో గుండెను సంపాదించే వరకు ఈ పంపు సదరు యువతిని కాపాడింది. "ఇది నా గుండె చేయాల్సిన పని మొత్తం చేసింది," అని కత్రీనా CBS ఫిలడెల్ఫియా ఛానెల్‌తో చెప్పింది. "ఇది 100% నా ప్రాణాల్ని కాపాడింది. అందుకే నేను నా ఇంపెల్లాకి 'ఎల్లా' అని పేరు కూడా పెట్టుకున్నాను." అని కత్రీనా సంతోషంగా తెలిపింది.

### ఇంపెల్లా 5.5 ఎలా పనిచేస్తుంది?

ఇంపెల్లా 5.5 ప్రపంచంలోనే అతి చిన్న హార్ట్ పంపు (smallest heart pump). గుండెకు అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలికంగా మద్దతు ఇవ్వడానికి దీన్ని రూపొందించారు. గుండెకు విశ్రాంతినిచ్చి, కోలుకునేలా చేస్తుంది. డాక్టర్లు గుండెకు ఆపరేషన్ చేయకుండానే దీన్ని అమర్చగలరు. అందుకే ఇది చాలామంది రోగులకు ఇదొక సేఫ్ ఆప్షన్.

### ముఖ్యమైన ఫీచర్లు, ప్రయోజనాలు

ఇది గుండెకు రక్తాన్ని పంప్ చేస్తుంది. ఇంపెల్లా 5.5 గుండె చేసే పనిని కొంతమేరకు తీసుకుంటుంది. ఇది గుండెపై భారం తగ్గిస్తుంది, తద్వారా గుండె శరీరమంతా రక్తాన్ని సులువుగా పంప్ చేయగలదు. ముఖ్యంగా ఎడమ జఠరిక (Left ventricle) పనితీరును ఇది మెరుగుపరుస్తుంది. అంతేకాదు, కార్డియోజెనిక్ షాక్ (cardiogenic shock) వంటి ప్రాణాంతక పరిస్థితుల్లో ఇది చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది. గుండెపోటు, గుండె ఆపరేషన్లు, లేదా గుండె పూర్తిగా బలహీనపడినప్పుడు ఈ షాక్ వస్తుంది. అలాంటి సమయాల్లో ఇంపెల్లా ఒక ప్రాణదాతలా పనిచేస్తుంది.


# హైదరాబాద్‌లో ఉంటున్నారా..

### మహిళలకు, మగవారికి ఎక్కువగా వచ్చే 4 క్యాన్సర్లు ఇవే!



**మహా:** హైదరాబాద్‌లో పురుషులు, స్త్రీలలో అత్యంత ప్రబలంగా ఉన్న క్యాన్సర్లను నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (NIMS) నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యంత ప్రబలంగా కనిపించగా, పురుషులలో నోటి క్యాన్సర్ సర్వసాధారణంగా మారింది. అలాగే మగ వారిలో లంగ్ క్యాన్సర్, స్త్రీలలో సర్వైకల్ క్యాన్సర్ కూడా ప్రబలంగా కనిస్తోంది. భారతదేశంలో అత్యధిక రొమ్ము క్యాన్సర్ సంభవం రేటు హైదరాబాద్‌లో నమోదైంది. నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ (NCRP) కింద విడుదల చేసిన జనాభా ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీ (PBCR) నివేదిక (2014-2016) ప్రకారం, నగరంలో రొమ్ము క్యాన్సర్ వయస్సుసర్దుబాటు రేటు (AAR) లక్ష మంది మహిళలకు 48 గా ఉంది. ఇది అన్ని ఇతర ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల కంటే ఎక్కువగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న 28 జనాభా ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీల (PBCRs) నుండి తీసుకున్న డేటా ప్రకారం, హైదరాబాద్ AAR చెన్నై (42.2), బెంగళూరు (40.5), ఢిల్లీ (38.6), ముంబై (34.4), పూణే (30) కంటే ఎక్కువగా ఉంది. దీనికి పూర్తి విరుద్ధంగా, మేఘాలయలో లక్ష మంది మహిళలకు కేవలం 7 చొప్పున అత్యల్ప AAR నమోదైంది. 2014 2016 మధ్య, హైదరాబాద్‌లో 11,596 కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. వాటిలో 5,143 పురుషులు కాగా 6,453 మహిళలు ఉన్నారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్చ్ (NCDIR), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) భాగస్వామ్యంతో NIMS లోని మెడికల్ ఆంకాలజీ విభాగం రూపొందించిన ఈ నివేదిక హైదరాబాద్‌లో క్యాన్సర్ కేసుల ఆందోళనకరమైన పెరుగుదలను వెలుగులోకి తెస్తుంది. హైదరాబాద్ జిల్లాలోని 23 ఆసుపత్రుల నుండి సేకరించిన డేటా ప్రకారం.. అన్ని రిజిస్ట్రీలలో అత్యల్ప మరణాలసంభవాల (M/I) నిష్పత్తిని నివేదించింది. ఇది 11.6 శాతం. పురుషులలో 758 మంది క్యాన్సర్ సంబంధిత మరణాలు, మహిళల్లో 582 మంది మరణించారు. దీని అర్థం పురుషులలో లక్ష మందికి 30.9 మరణాల రేటు, మహిళలకు 20.2 మరణాల రేటు ఉంది.

# విటమిన్ సి లోపం ఉంటే కంపు కొడుతారు



జననేంద్రియాలు, చంకలు, అరచేతులు, అరికాళ్ళు దుర్వాసనకు ఎక్కువగా గురవుతాయి. ప్రజలు ఈ సమస్య బారిన పడటానికి అనేక కారణాలు ఉన్నాయి. సబ్బుతో క్రమం తప్పకుండా స్నానం చేసినప్పటికీ చాలా మందికి శరీర దుర్వాసన వస్తుంది. ఇది అసౌకర్యకరమైన సమస్య. దుర్వాసన ఉన్న వాటిని అందరూ నివారించాలని కోరుకుంటారు. కానీ చాలా సార్లు, సిగ్గు కారణంగా ఎవరికి ఆ సమస్య గురించి కూడా చెప్పలేరు.

జననేంద్రియాలు, చంకలు, అరచేతులు, అరికాళ్ళు దుర్వాసనకు ఎక్కువగా గురవుతాయి. ప్రజలు ఈ సమస్య బారిన పడటానికి అనేక కారణాలు ఉన్నాయి. పోషకాహార నిపుణుడు లావ్నీత్ బాత్రా అంటున్నారు. మధుమేహం, థైరాయిడ్ వ్యాధి, మందుల దుష్ప్రభావాలు, హార్మోన్ల మార్పులు, పోషకాహార లోపం, మద్యం, కొన్ని ఆహారాలు, ఆహారం, ఒత్తిడి, యుక్తవయస్సు, ఋతుస్రావం, ఇన్ఫెక్షన్లు, అథ్లెట్స్ ఫుట్ వంటి వివిధ కారణాల వల్ల శరీరంలోని వివిధ భాగాలలో దుర్వాసన రావచ్చు.

ఆహారంలో విటమిన్ సి లేకపోవడం వల్ల వివిధ చర్మ సమస్యలు వస్తాయి. దాని వల్ల శరీర దుర్వాసన రావచ్చు. కాబట్టి క్రమం తప్పకుండా విటమిన్ సి తీసుకోవడం మర్చిపోవద్దు. మీరు సిట్రస్ పండ్లు, బెర్రీలు, మిరపకాయలు, బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు, బంగాళాదుంపలలో విటమిన్ సి పుష్కలంగా కనుగొంటారు. ఈ ఆహారం తినడం మర్చిపోవద్దు. చర్మ ఆరోగ్యానికి విటమిన్ డి కూడా చాలా ముఖ్యం. విటమిన్ డి ప్రయోజనాల్లో బలమైన ఎముకలు, మొత్తం శ్రేయస్సు, అందమైన చర్మం ఉన్నాయి. ఇది చర్మానికి యాంటీ మైక్రోబయల్ పెప్టైడ్‌ల సరఫరాను నిర్వహిస్తుంది.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# పనామా పంతం నెగ్గింది

### ట్రంప్.. మామూలోడు కాదు సామీ




పనామాపై ముందునుండీ పట్టుబట్టి ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇదో సంచలనమే. డొనాల్డ్ ట్రంప్ మామూలోడు కాదని, అనుకున్నది సాధించేవరకు ప్రత్యర్థులను ప్రశాంతంగా ఉండనివ్వడని మరోసారి స్పష్టమైంది. అమెరికా రక్షణ మంత్రి హెగ్సే, పనామా పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఫ్రాంక్ అలెక్స్‌కు మధ్య పనామాపై ఒప్పందం కుదిరింది. తమ యుద్ధ నౌకలు ఈ కెనాల్ నుంచి ప్రయాణించినప్పుడు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఆ దేశం అంగీకరించిందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సె వెల్లడించారు. ఒప్పందం ప్రకారం అమెరికా ప్రభుత్వ నౌకలకు దీని నుంచి భారీ మొత్తంలో నగదు మిగులుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో అక్రమ వలసదారులపై ఆ దేశం తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోందని మెచ్చుకొన్నారు. ఈ ఒప్పందం విషయాన్ని అమెరికా విదేశాంగశాఖ కూడా ధ్రువీకరించింది. అమెరికా ప్రభుత్వ నౌకలు ఇప్పుడు పనామా కెనాల్ నుంచి ఎటువంటి ఛార్జీలు లేకుండా ప్రయాణించవచ్చని ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొంది. వాస్తవానికి కొన్నాళ్ల క్రితమే పనామా అమెరికాకు కొన్ని రాయితీలు ఇవ్వాలని నిర్ణయించుకొంది. అయితే నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నాటి నుంచి ట్రంప్ పనామా కెనాల్‌ను తిరిగి స్వాధీనం చేసుకొంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందుకోసం సైనిక శక్తిని కూడా వాడే అవకాశం ఉందని ఆయన సంకేతాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా ఆ చిన్న దేశంలో ఆందోళన మొదలైంది. అమెరికాకు చెందిన 40 శాతం కంటైనర్లు పనామా నుంచి ప్రయాణిస్తాయి. ఇక్కడ చైనాకు చెందిన సంస్థలు ఇక్కడి ఓడరేవుల్లోనే పెట్టుబడి పెట్టడాన్ని ట్రంప్‌తో సహా ఆయన విదేశాంగ మంత్రి రూబియో కూడా తప్పుపట్టారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక తాము చైనాకు చెందిన బీఆర్ఐ ప్రాజెక్టులోని కాంట్రాక్టులు పునరుద్ధరించుకోమని పనామా అధ్యక్షుడు జాస్ రౌల్ మోలినో హామీ ఇచ్చారు. ట్రంప్ ఇప్పటికీ అసంతృప్తిగా ఉన్నా ఆ దేశం కొన్నింటికి అంగీకరించడం వల్ల కొంత మెత్తబడ్డారు. నౌకాయాన భారం తగ్గిస్తూ అట్లాంటిక్‌పసిఫిక్ సముద్రాలను కలుపుతూ అమెరికా భారీ వ్యయప్రయాసలతో పనామా కాలువను 1914లో నిర్మించింది. దీనిని తొలుత అమెరికానే నిర్వహించింది. కానీ, పనామా దేశంలో దీనిపై తీవ్ర అసంతృప్తితో ఘర్షణలు చెలరేగడం వల్ల 1977లో నాటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఈ కాలువను ఆ దేశానికి అప్పజెబుతూ ఒప్పందం చేసుకొన్నారు. ఈ కెనాల్ తటస్థంగా ఉండి తీరాలని అమెరికా షరతు విధించింది. ఇక్కడ ఎటువంటి ముప్పు వచ్చినా అమెరికాకు దానిని రక్షించుకొనే హక్కు ఉంటుందని పేర్కొంది. ఆ తర్వాత పనామా ప్రభుత్వం కూడా కాలువ అభివృద్ధికి భారీ మొత్తంలోనే ఖర్చు చేసింది. ట్రంప్ పట్టుదలతో ఎట్టకేలకు పనామాపై అమెరికాకు పట్టుచిక్కింది.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

■ సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి..ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, మహా:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటికి ప్రభుత్వం చర్యలు





**ఇబ్రహీంపట్నం, (రంగారెడ్డి జిల్లా) మహా:** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్యాలయాన్ని, త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు హిమాయత్ సాగర్ జలాశయం నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు 6 కోట్ల వ్యయంతో 35 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి పారిశుద్ధ ప్లాంటును వినియోగంలోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. కాలనీలో కనీస సౌకర్యాల కల్పన కోసం 215 కోట్లు కేటాయించి సిసి రోడ్లు, బీ.టీ రోడ్లు,కమ్యూనిటీ హాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,



వీధి దీపాలు సమకూర్చుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఓఆర్ఆర్ అవతల పరిసరాల గ్రామాల్లో 780 కోట్లతో నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 7 TMCల గోదావరి నీటిని హైదరాబాద్ నగరానికి తెచ్చేందుకు కావలసిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడించారు. మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. ఈరోజు 9.50 లక్షల వ్యయంతో అన్ని హంగులు కలిగిన నూతన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన సముదాయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రోజు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదవారికి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, మాజీ మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

- లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోబడతాయి
- పోలీస్ వ్యవస్థ ప్రజల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు
- ఇబ్రహీంపట్నం ఏసీబీ కేపీవి రాజు



**యాచారం, మహా:** హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిపత్రి గ్రామంలో ఆన్ లైన్ గేమ్స్, డ్రగ్స్, పేకాట ఇతర వ్యసనాల గురించి అవగాహన కార్యక్రమం పోలీసులు నిర్వహించారు. యాచారం మండలం, తాడిపత్రి గ్రామంలో, ఇబ్రహీంపట్నం ఎసిపి కేపీవి రాజు తాటిపర్తి గ్రామానికి విచ్చేసి ఆన్ లైన్ గేమ్స్, డ్రగ్స్, పేకాట ఇతర చెడు వ్యసనాల వల్ల యువత తప్పుదోవ పడుతుందని, ఇలాంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని యువతను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏసిపి రాజు మాట్లాడుతూ... ఆన్ లైన్ గేమ్స్, లోన్ ఆప్స్ వల్ల యువత సూసైడ్ చేసుకుంటున్నారని, అలాంటి వాటికి ఎవరు అలవాటు పడవద్దని, అదేవిధంగా



డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచనలు ఇవ్వడం జరిగింది. గ్రామంలోని ప్రజలతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని ప్రజలకు భరోసా కల్పించారు. యువత చెడుదారి పట్టకుండా, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. గంజాయి డ్రగ్స్ వంటి ఇతరత్రా మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి, లేని పక్షంలో కఠిన తరమైన చర్యలు తీసుకోబడతాయని ఏసిపి హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.


# మామ ఆస్తిపై అల్లుడికి హక్కులు ఉన్నాయా?

## మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు

**మహా :** తన అల్లుడు తన ఇంటిని ఆక్రమించుకున్నాడని ఆరోపిస్తూ ఒక వృద్ధుడు కేసు పెట్టాడు. మధ్యప్రదేశ్ హైకోర్టులో ఒక కేసు విచారణ సందర్భంగా ఒక న్యాయమూర్తి ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చారు. ఈ కేసులో, అల్లుడు తన మామగారి ఇంటిని వెంటనే ఖాళీ చేయమని ఆదేశించారు. అల్లుడు తన మామగారి ఇంట్లో నివసించాడు. అయితే, అతని మామ తన అల్లుడిని ఇంటి నుండి బయటకు వెళ్ళమని అడిగినప్పుడు, అతను ఆ ఇంటిపై తనకు కూడా హక్కులు ఉన్నాయని చెప్పడం ప్రారంభించాడు.

**ఈ సంఘటన ఏమిటి?:**

భోపాల్ నివాసి అయిన దిలీప్ మర్మత్ తన మామ ఇంట్లో నివసించేవాడు. కొంతకాలం క్రితం, అతని మామ ఎస్ డీఎం కోర్టులో ఒక కేసు దాఖలు చేశారు. అతన్ని ఇల్లు ఖాళీ చేయమని అప్పీల్ దాఖలు చేశారు. అక్కడి నుండి ఇల్లు ఖాళీ చేయమని ఆదేశం వచ్చినప్పుడు, దిలీప్ భోపాల్ కలెక్టర్‌కు అప్పీల్ చేయగా తిరస్కరించారు. తరువాత, అల్లుడు హైకోర్టులో అప్పీలు చేశాడు. మామ నివసించే చోట ఇల్లు కట్టుకోవడానికి రూ. 10 లక్షలు. అల్లుడు చెల్లించాడని పేర్కొన్నాడు. కానీ కోర్టు అతన్ని ఇల్లు ఖాళీ చేయమని ఆదేశించింది. దిలీప్ తన మామ ఇంట్లో మాత్రమే నివసించడానికి అనుమతి ఉందని కోర్టు తెలిపింది. అటువంటి పరిస్థితిలో, అతను ఆ ఇంటిని కొనలేదు. అల్లుడి పేరుతో ఆస్తి కొనుగోలు చేస్తే, అతను దానిపై తన హక్కులను క్లెయిమ్ చేసుకోవచ్చు. కానీ అతను ఆస్తిలో నివసించడానికి మాత్రమే అనుమతిస్తే, అతను ఆస్తిపై తన హక్కులను క్లెయిమ్ చేయలేడని చెప్పారు.



### ఫిబ్రవరిలోనే 35 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు..!

వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ కారణంగా భూమి వేడెక్కుతోంది. భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఇక సీజన్‌లు కూడా మారిపోతున్నాయి. వానాకాలంలో ఎండలు దంచి కొడితే ,ఎండా కాలంలో వానలు కురుస్తున్నాయి. శీతాకాలం చలి ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో అతి శీతలంగా ఉంటుంది. దీంతో వ్యాధులు ముసురుకుంటున్నాయి. కొత్త కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం దేశంలో శీతాకాలం సీజన్. కానీ వాతావణం భిన్నంగా మారుతోంది. ఉత్తర భారత దేశంలో చలి ప్రభావం కొనసాగుతుండగా, దక్షిణ భారత దేశంలో వాతావరణం వేడెక్కుతోంది. జనవరి చివరి వారం నుంచే క్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. 30 డిగ్రీలకుపైగా నమోదైన ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి 5వ తేదీన 34 డిగ్రీలు దాటింది. దీంతో వేసవి ముందే వచ్చిందా అన్న భావన కలుగుతోంది. ఏటా వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈసారి ఫిబ్రవరిలోనే ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు చేరువగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. 2024 వేసవిలో 50 డిగ్రీలకు చేరువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలోనూ అంతే స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. 2023లో ఆరు నెలలు సాధారణం కన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 2024లో అయితే ఏడాదంతా సాధారణం కన్నా ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**2024లో రికార్డు ఉష్ణోగ్రత..**

1901 నుంచి సేకరిస్తున్న సమాచారం ప్రకారం.. 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ఈ ఏడాది సగటు ఉష్ణోగ్రత 0.65 డిగ్రీలు పెరిగింది. గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కన్నా 0.37 డిగ్రీలు పెరిగింది. ఈ ఏడాది జనవరిలో సగటు ఉష్ణోగ్రత 0.94 డిగ్రీలు ఎక్కువగా నమోదైంది. 1958లో గరిష్టంగా 1.17 డిగ్రీలు, 1990లో 0.97 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆ తర్వాత ఈ జనవరిలో నమోదైనదే అత్యధికం.

**లానినా' పైనా ప్రభావం**

వాతావరణ మార్పుల ప్రభావం లానినా పరిస్థితులపై పడుతోంది. లానినా పరిస్థితులు బలహీన పడడంతో శీతాకాలంలోనూ చలి తీవ్రత అసాధారణంగా లేదు. వచ్చే వారం తూర్పు, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఉత్తర, మధ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగతాయని అంచనా వేస్తున్నారు. ఇక దక్షిణ, వాయువ్య భారతంలో కొన్ని మినహా అన్ని ప్రాంతాల్లోనూ వేడి వాతావరణం ఉంటుందని పేర్కొంటున్నారు.

**ఆధోనిలో 35 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత.**

ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటుతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. రెండు రోజులుగా ఉక్కపోత మొదలైంది. కర్నూలు జిల్లా ఆధోనిలో శుక్రవారం గరిష్టంగా 35.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పల్నాడు, అన్నమయ్య, వైఎస్సార్, ప్రకాశం, నంద్యాల, అనకాపల్లి, శ్రీసత్య సాయి, కర్నూలు, అనంతపురం, తిరుపతి, ఎన్టీఆర్, ఏలూరు తదితర జిల్లాలో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. శుక్రవారం (జనవరి 31న) తుని, నందిగామ, గన్నవరం, నంద్యాల, కడప తదితర ప్రాంతాల్లో సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోనూ ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉక్కపోత పెరుగుతుందని తెలిపింది.

## స్కూల్ వ్యాన్ డీకొని నర్సరీ విధ్యార్థి మృతి



- వ్యాన్ డ్రైవర్ సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ గే ఘటనకు కారణం
- తన కళ్ళముందే చెల్లి చనిపోయిందని ఆరేళ్ళ చిన్నారి కన్నీరు మున్నీరు

**రంగారెడ్డి జిల్లా, మహా:** పెద్దఅంబర్ పేట్ లో ఘటన ఎల్బీనగర్, ఫిబ్రవరి 6,మహా: స్కూల్ వ్యాన్ నుండి కిందకు దిగిన నర్సరీ స్టూడెంట్ ను అదే స్కూల్ వ్యాన్ రివర్స్ లో తీస్తూ డీ కొట్టడంతో ఆ విధ్యార్థి మృతి చెందిన ఘటన గురువారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దఅంబర్ పేట్ లో చోటుచేసుకుంది.పోలీసులు,చిన్నారి పేరెంట్స్ చెప్పిన వివరాల ప్రకారం.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన నర్సింహా,శ్రీలత భార్యభర్తలు వీరికి ఇద్దరు బిడ్డలు అనన్య,రిత్విక, ఒక కొడుకు కాగా పెద్దఅంబర్ పేట్ లో నివాసం ఉంటున్న వీరు తమ ఇద్దరు కూతుర్లను హయత్ నగర్ లోని శ్రీచైతన్య స్కూల్ లో చదివిస్తున్నారు.అనన్య(6) ,రిత్విక(4)రోజులానే గురువారం స్కూల్ ముగిసిన తర్వాత స్కూల్ వ్యాన్ లో ఇంటి వద్ద దింపిన డ్రైవర్ ఆ చిన్నారులు అక్కడి నుండి వెల్లకముందే వ్యాన్ ను రివర్స్ తీశాడు.వ్యాన్ వెనుక ఉన్న రిత్విక పైకి వ్యాన్ ఎక్కడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించగా ఆ చిన్నారి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నారు.కూతురు మృతితో ఆ తల్లిదండ్రులు తల్లడిల్లారు.అయితే ఈ ఇద్దరు విధ్యార్థులు రోజు వెళ్ళే వ్యాన్ కాకుండా వేరే వ్యాన్ రావడం ఆ డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా చిన్నారులను గమనించకుండా రివర్స్ లో రావడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో అనన్య కు కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. స్కూల్ ముందు విధ్యార్థి సంఘాలు, చిన్నారి బంధువుల ఆందోళన ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్ ను నడపడమే కాకుండా చిన్నారుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలు విధ్యార్థి సంఘాల నాయకులు,చిన్నారి బంధువులు స్కూల్ ముందు ఆందోళనకు దిగారు.బాధిత కుటుంభానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు ఎంఈఓ వచ్చి చర్యలు తీసుకుంటామని సర్ధి చెప్పడంతో ఆందోళన విరమించారు.



## ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


**ఢిల్లీ, మహా :** ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలని చెప్పారు. ఈ అంశంపై న్యాయం నిపుణులతో చర్చిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని చెప్పారు. యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్య హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలోని యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. వైస్ ఛాన్స్‌లర్ ఎంపికలో నిపుణులు ఉండేలా పారదర్శకంగా ఉండాలని సూచించామని అన్నారు. తమ అభిప్రాయాలు యూజీసీకి సైతం చెప్పామన్నారు. మరో మంత్రి నితిన్ గడ్కరీను కూడా కలిసి సిరిసిల్లతో ముగుస్తున్న ఎన్ హెచ్ 365బి ని రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి కట్టి కోరుట్ల వరకు పొడిగించాలని కోరామని కేటీఆర్ చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైంది

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు..రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



**ఉప్పల్, మహా:** సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 30 ఏళ్లుగా సాధ్యం కాని వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే పరిష్కారం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దళితుల పక్షపాతిగా ఉంటూ వస్తుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపడం పట్ల హర్షిస్తూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల మాదిగ జాతి ఆశను ఆకాంక్షను, కలను సాకారం చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి మాదిగజాతి ఔన్నత్యాన్ని పెంచి జాతి ఆకాంక్షలను నెరవేరుస్తున్న మన బాహుబలి సాహస వీరుడు రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లుకు మొదటి నుండి కర్త, కర్మ క్రియ, ప్రధాన భూమిక పోషించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మాదిగ సమాజం, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, మహంకాళి దేవాలయ చైర్మన్ నాచారం గుంటుక కృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఎస్ సి సెల్ కోర్డినేటర్ ఎహె ఆర్ మోహన్,



వసునూరి ప్రకాష్ రెడ్డి, ఎస్ సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మహిళా అధ్యకురాలు అమరేశ్వరి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, గన్నరం విజయ్ కుమార్, బండారం శ్రీకాంత్ గౌడ్, ఎం రాజేష్, తుమ్మల దేవి రెడ్డి, అన్వార్ పాషా, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఆఫ్జాల్ భాయ్,బోడిగే మల్లేష్, చిన్న చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మల రాజేందర్ రెడ్డి, అల్వాల భాస్కర్, ప్రశాంత్ రెడ్డి, జనగాం రామకృష్ణ, నవీన్ కుమార్, గండు భాస్కర్ రెడ్డి, మోహన్ నాయక్, వెంకటేష్ సేటు, నవీన్ యాదవ్, కుమార్, రాంచేందర్, నాగూర్ బాషా, పీరంబీ, మల్లికార్జున్, సందీప్ భూషణ్, సందీప్, పంతులూరి భాస్కర్, ఎస్ సి సెల్ పస్తం శ్రీరాములు, తూర్పటి జంగయ్య, పస్తం శ్రవణ్, జలీల్ పాషా, నూతలకంటి రాజు, దేవాలయ ధర్మకర్త పూర్ణిమ, బొల్లం నరేష్,చిల్కా నరేష్, సుజాత, ఏర్పుల బాలరాజ్, అబ్రహం, చందు నాయక్, మునీర్, రాజశేఖర్ కృష్ణా రెడ్డి, రజియా సుల్తానా, అజీమ్, గద్ద క్రాంతి, బండారం రఘు, శ్రీనివాస్ రెడ్డి, షర్ఫుద్దీన్, షాహిద్, జాఫర్, గణేష్ నాయక్, వాసు నాయక్, డివిజన్ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర నాయక్, చింతల బాబు, విశాల్ కుమార్, శంకర్, జావిద్, షబ్బీర్, అర్జున్, కృష్ణ, రాఘవేంద్ర ప్రసాద్, సాయి కిరణ్, ధర్మరాజు, మహేందర్ కొంపల్లి బాలరాజ్, మహేందర్, కిరణ్ రాజేష్,గణేష్ శంకర్ భరత్, డేవిడ్, రమేష్, గీత, బండారు జ్యోతి, పంతులూరి భాస్కర్, ఇతరులు పాల్గొన్నారు.

## నాదర్గుల్ గ్రీన్ హోమ్స్ లో చోరీ

**బంగారం వెండి నగదు అపహరణ..మహిళ ఫిర్యాదు రంగంలోకి పోలీసులు**



**ఇబ్రహీంపట్నం, మహా:** ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రీన్ హోం కాలనీలో ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి తెగబడ్డారు. బాలాపూర్ మండలం, నాదర్గుల్ గ్రామ పరిధిలోని గ్రీన్ హోం కాలనీలో నివాసం ఉంటున్న హలీమా కుటుంబం గత నెల 31వ తారీఖున బంధువుల ఇంటికి వెళ్లి, ఈనెల ఆరో తారీకు ఉదయం తిరిగి సొంత ఇంటికి చేరుకున్నారు. దీంతో ఇంటికి చేరుకున్న మహిళకు ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉండడంతో ఆందోళనకు గురై, ఇంట్లోకి వెళ్లి చూడగా అల్మారా తాళం పగలగొట్టి వెండి బంగారంతో పాటు నగదు కూడా దొంగలు ఎత్తుకెళ్లారని గమనించిన ఆమె వెంటనే ఆదిభట్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుర్తుతెలియని కొందరు వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాన్ని పాల్పడ్డారని ఆమె ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి దుండగులను పట్టుకుంటామని తెలిపారు.

# తొర్రూరు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం వికటించి యువకుడు మృతి



**మహబూబాబాద్, మహా:** తొర్రూర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్‌లో వైద్యం వికటించి యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన సంచలనంగా మారింది. జలుబు కారణంగా ఆస్పత్రికి వచ్చిన దాసరోజు సిద్దు (16) అనే బాలుడు ఇంజెక్షన్ వేయించుకున్న క్షణాల్లోనే మృతి చెందాడు. ఈ ఘటనతో ఆస్పత్రి ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. డెడ్ బాడీతో మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబసభ్యుల కోపం ఉధృతమవడంతో తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించిన డాక్టర్‌ను పట్టుకొని చితకబాదారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసుల సమక్షంలోనే డాక్టర్‌ను రక్షించి బయటకు పంపించారని మృతుని బంధువులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత పెరిగిపోతుండటంతో సీఐ సహా నలుగురు ఎస్సైలు, పది మంది కానిస్టేబుళ్లతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబం డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతుండగా, పోలీసులు శాంతి భద్రతలు పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఘటనతో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్లక్ష్య వైద్య విధానం మరోసారి దృష్టిలోకి రావడంతో అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.



## పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

- ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా
- పరీక్షా సామగ్రి అందజేత

**ఆదిలాబాద్ మహా :** సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ లో ప్రీ మెట్రిక్ వసతి గృహ పదో తరగతి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి తరగతులను ప్రారంభించారు. పరీక్షలకు విద్యార్థులు ఎలా ప్రిపేర్ కావాలి, గత పరీక్షలలో వచ్చిన ప్రశ్న పత్రాలను విశ్లేషించుకొని ఎలా చదువుకోవాలో తెలియజేశారు. అనంతరం పదవతరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాభివృద్ధి శాఖ అధికారి రాజలింగు, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత కుమారి, సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ కంటేశ్వర్, ప్రవీణ్, రమాకాంత్ రెడ్డి , విట్టల్ ,సుశీల, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గాకు కంది శ్రీనివాస రెడ్డి 51 వేల రూపాయల విరాళం

**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ పట్టణంలోని చాందా (టీ) లో గల హజ్రత్ సయ్యద్ సిరాజ్ ఉద్దీన్ రాజన్ షావలీ దర్గా కు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి 51 వేల రూపాయల విరాళాన్ని ఇచ్చారు. దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆయన తరపున మైనారిటీ నాయకులు కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవా భవన్ లో దర్గా నిర్వాహకులకు అందచేసారు. దీంతో పాటు దర్గా ప్రహరీ గోడ నిర్మాణ పనుల నిమిత్తం ఎస్ డీఎఫ్ నిధులు 3 లక్షల రూపాయల వర్క్ ప్రొసీడింగ్స్ కాపీలను దర్గా కమిటి మత పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు జాకీర్ మౌలానా,రషీద్ అలీ ఖాన్,ఫైజల్లా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,ముజాహిద్,మొహమ్మద్ రఫీక్,లోక ప్రవీణ్ రెడ్డి,ఎం.ఏ షకీల్,కిజర్ పాషా,షేక్ ఇమ్రాన్,ఎం.ఏ కయ్యుమ్,షేక్ ఖలీం,సయ్యద్ షాహిద్ అలీ,నూర్ ఖాన్,డేరా కృష్ణ రెడ్డి,అస్బాత్ ఖాన్,అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూర్ లో డయేరియా విజృంభణ



మంచిర్యాల మహా : మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో డయేరియా చాప కింద నీరులా విజృంభిస్తోంది. గత నాలుగు రోజులుగా పట్టణంలోని ప్రజలు తీవ్ర వాంతులు, విరేచనాలతో స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. వారం రోజులుగా చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వాంతులు, విరేచనాలతో ఇప్పటివరకు దాదాపు 50 మందికి పైగానే రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. పట్టణంలోని త్రాగు నీరు కలుషితం అవడం వల్లే వాంతులు, విరేచనాలు అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెన్నూరు మున్సిపల్ అధికారులు, జిల్లా వైద్య అధికారులు వెంటనే స్పందించి డయేరియా మరింత తీవ్రతరం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల పరిశీలన

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**



**వరంగల్, మహా:** వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్, హాస్టల్ లో పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు, హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్ అందచేత



**సిద్దిపేట జిల్లా, మహా:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామాని కి చెందిన కయితీ రాజు కు రూ.28500 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మోతెకాని కనకయ్య బాధితుని చెక్కును అందజేశారు. చెక్కు మంజూరుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధితుడు బంధువులు మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతం కన్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం సహాయ నిధిని రేవంత్ రెడ్డి పెదప్రజల కోసం ప్రతి నెల వేలకోట్ల రూపాయలు అందజేస్తూ ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుంటున్నారన్నారు. మండలం లో మేము కోరిన అభివృద్ధి పనులు వందల మంది సీఎం సహాయ నిదులు ఇస్తున్న ముఖ్య మంత్రి మెదక్ ఇంచార్జి మంత్రి కొండా సురేఖ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జికు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివ, దాసరి కిషన్, ఆవుల నాగరాజు,చేర్యాల బాలయ్య, రాములు, జైపాల్ రెడ్డి,తుపాకుల శ్రీనివాస్, మూల రాంరెడ్డి,దప్పు కనకయ్య, రాజు, కృష్ణ, పాల్గొన్నారు

# మినీ జాతరకు ఏర్పాట్లు పూర్తి

- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**



**ములుగు, మహా :** ఈనెల 12 నుండి 15 వరకు మేడారంలో జరుగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ దర్శనానికై మినీ జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం మేడారంలో చేపట్టిన వైద్య శిబిరం ఏర్పాట్లు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు. అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా 24 గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర చికిత్స అవసరమైన వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చూసుకోవాలని, దొంగతనాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటా అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని, జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకై అందరూ బాధ్యత వహించాలి

**ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక**

**ఇబ్రహీంపట్నం, మహా:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో ఈరోజు ఫ్యాకల్టీ ఆఫ్ లైఫ్ సైన్సెస్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పర్యావరణ పరిరక్షణ సమితి' సహకారంతో 'మానవ చర్యల ప్రభావం పర్యావరణ సమతుల్యానికి సవాళ్లు పరిష్కార మార్గాలు'అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పర్యావరణ పరిరక్షణ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్ యాదయ్య ముఖ్య వక్తగా ప్రసంగించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ విధిగా తమ వంతు బాధ్యతను గుర్తించి రాబోయే తరాలకు కాలుష్యరహిత పర్యావరణాన్ని అందించాలని ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు అధిక లాభాల కోసం పర్యావరణాన్ని పాడుచేసి దాన్ని బాగు చేయడంలో తమ కర్తవ్యాన్ని విస్మరించారని అందరూ ఈ విషయాన్ని గుర్తించి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, గాలి, నీరు, భూమి కలుషితం కాకుండా కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏ.రచన సమన్వయకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, జంతుశాస్త్ర అధ్యాపకులు నరేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ రాకేష్ భవాని ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మకు పాడె కట్టి శవయాత్ర

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌఠ (బీ) గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్) దిష్టిబొమ్మకు పాడె కట్టి డప్పుచప్పుళ్లతో శవయాత్ర నిర్వహించారు.ఇటీవల జరిగిన బీసీ బహిరంగ సభలో ఆయన రెడ్డిలపై ఇష్టారీతిన అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. తమ కులాన్ని కించపరిచేలా మాట్లాడి రెడ్డిల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నకు ఖబడ్దార్ అని హెచ్చరికలు పంపారు. ఎవరైనా సరే తమను అవమానిస్తే సహించేది లేదన్నారు. అటు ఆదిలాబాద్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఫిర్యాదు చేసారు. మల్లన్న తమ కులాన్ని దూషించాడని ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.



## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజపల్లి నాగమల్లు కు జాతీయ పురస్కారం

**హైదరాబాద్, మహా:** తన విధులు నిర్వర్తిస్తూనే సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ అంజపల్లి నాగమల్లు కు జాతీయ పురస్కారం దక్కింది.నిజయితీపరులను గౌరవించాలనే లక్ష్యంతో పనిచేసే "అవే" సంస్థ హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో కార్యక్రమం నిర్వహించి సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, చిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపల్లి నాగమల్లుకు భారత సుప్రీం కోర్ట్ మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, చేతుల మీదుగా అందించారు. అంజపల్లి నాగమల్లు ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు, గత 15 సంవత్సరాలుగా పోలీస్ విభాగంలో పనిచేస్తూ అవినీతికి దూరంగా, లంచం తీసుకోకుండా, ప్రజలకొరకు పనిచేసే వారికీ అవే సంస్థ అవార్డులు అందించి వారిని అభినదిస్తునదని అవే సంస్థ వ్యవస్థాపకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరీ తెలిపారు. అందుకే నాగమల్లును అవినీతి లేని వ్యక్తిగా ఈ అవార్డు అందించామని చెప్పారు .ఈ అవార్డు ప్రధానోత్సవం లో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి,మాజీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, మండాది కృష్ణారావు పాండిచేరీ మాజీ మంత్రి,ఎం. నాగేశ్వరావు ఈనాడు జర్నలిజం ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు, భారతదేశంలో అత్యుత్తమ పౌరులకి అందించే అవినీతి రహిత అవార్డు అందుకోవడం పట్ల, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేసారు.

# బాధితులకు అండగా 'భరోసా'

**డీఎస్పీ డీసీఆర్బీ కిషోర్ కుమార్**



**ములుగు, మహా :** మహిళల భద్రత కోసం, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని డీఎస్పీ డీసీఆర్బీ కిషోర్ కుమార్ అన్నారు. గురువారం భరోసా సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా నోడల్ ఆఫీసర్, డీఎస్పీ డీసీఆర్బీ కిషోర్ కుమార్ మాట్లాడారు. మహిలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు అత్యాచారాలు వంటి సమస్యలకు సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ భరోసా కేంద్రాలు బాధితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పనిచేస్తున్నాయన్నారు. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో ధైర్యాన్ని పెంపొందించి భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లా కేంద్రంలోనూ భరోసా కేంద్రంను గత సంవత్సరం ఫిబ్రవరి 6న ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కేంద్రం ములుగు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో విజయవంతంగా సేవలందిస్తున్నదని డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు. సంబంధిత కేసుల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన సేవలను అందించడంలో ఈ భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నదని, మానసిక చికిత్స, కౌన్సిలింగ్, మెడికల్, లీగల్, ప్రాసిక్యూషన్ బాధితులకు సేవలు అందిస్తున్నదన్నారు. ఈ కేంద్రం ఏర్పడిన గత సంవత్సర కాలం నుండి అత్యాచార కేసుల బాధితులకు, ఫోక్సో కేసులలో బాధితులకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, కొన్ని సంఘటనల్లో ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేని మహిళా బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ములుగు భరోసా సెంటర్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఎస్సై ఎం. స్రవంతి, సెంటర్ కోఆర్డినేటర్ జే. అనుష సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని డీఎస్పీ డీసీఆర్బీ కిషోర్ కుమార్ తెలిపారు.



## పోలీస్ ఠాణాను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

**వరంగల్, మహా:** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కమిషనరేట్ పరిధిలోని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎక్కడ వున్నాడు, మిగితా సిబ్బంది ఏం విధులు నిర్వహిస్తున్నారో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ను సీపీ అడిగి తెలుసుకోవడం తో పాటు స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా సీపీ పరిశీలించారు.

# ఎస్‌టిపిల ఏర్పాటుకు స్థలాలను గుర్తించండి

**జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య, డా. సత్య శారద**



**హనుమకొండ, మహా:** ఎస్ టి పి ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో బల్దియా ఆధ్వర్యం లో " అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగు నీటి నిర్వహణ వ్యవస్థ, ఎస్ టీ పి లఏర్పాటు కోసం స్థలాల గుర్తింపు" పై అధికారులు, కన్సల్టెన్సీ లతో జరిగిన సమన్వయ సమావేశంలో పై ఎన్ కే బిల్డ్ కాన్ ప్రైవేటు లిమిటెడ్ కన్సల్టెంట్ ప్రతినిధుల చే ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో కలెక్టర్ల తో పాటు కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఇరు జిల్లాలకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని సమీక్షించారు. వరంగల్ మహా నగరంగా పాలక సంస్థ పరిధిలోని 2055 సంవత్సరం వరకు సుమారు 21.31 లక్షల జనాభాకు అవసరమయ్యే ప్రణాళికలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాధమిక సర్వేను నిర్వహించినట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని. అందుకుగాను 9 జోన్లను ఏర్పాటు చేసి, ప్రతి జోన్లో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ఆయా ప్రాంతాల్లో అవసరమైన స్థలం గురించి కన్సల్టెన్సీ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ సర్వేలో ఎస్టీపీల కొరకు స్థలాల ఫీజిబిలిటీని సంబంధిత రెవెన్యూ అధికారులు బృందాలను ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో ఆయా స్థలాలను పరిశీలించి త్వరితంగా ఎంపిక చేయాలన్నారు.ఆయా మండలాల పరిధిలో సాధ్యపడక పోతే మరో ప్రాంతాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాసరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, రాథోడ్ రమేష్, కూడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ రవీందర్ రాధాకర్ ఇరిగేషన్ అధికారి సీతారాం, ఈఈ లు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను వేరు చేయడం పై అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**





**హనుమకొండ, మహా:** గ్రేటర్ వరంగల్ మహానగరంలోని తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. హనుమకొండ లోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ (తడి పొడి చెత్తను వేరు చేయడం) కంపోస్టు యూనిట్లను కమీషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తం గా సమగ్ర సానిటేషన్ విధానాలను అవలంబించడానికి ప్రయోగాత్మకంగా హన్మకొండ పరిధి లో 6 ,49 డివిజన్ లను ఎంపిక చేసి అట్టి డివిజన్ లలో వేరు గా చెత్త సేకరణ చేయడం అలా సేకరించిన తడి చెత్త ను మున్సిపల్ గెస్ట్ హౌస్ యందు కంపోస్టు యూనిట్ కు చేర్చడం దానిని ఎరువుగా మార్చడం తో పాటు పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియ రెండు డివిజన్ లలో విజయవంతం ఐతే బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీనివాస్ శ్యామ్ రాజ్ అనిల్ సంపత్ రెడ్డి నిరంజన్ వెంకన్న తోపాటు ఐటిసి ప్రతినిధి పవన్, తదితరులు, పాల్గొన్నారు.

# ఎల్ఐసీ పాలసీ ఉన్న వారికి హెచ్చరిక..

## బీమా సంస్థ కీలక ప్రకటన

మన దేశంలో దేశీయ అతిపెద్ద బీమా రంగ సంస్థ భారతీయ జీవిత బీమా కంపెనీ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (LIC)కి ప్రత్యేక స్థానముంది. ఎన్నో పాలసీలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నేపథ్యంలో తన వినియోగదారులకు ఎల్ఐసీ కీలక హెచ్చరిక జారీ చేసింది. దేశీయ అతిపెద్ద బీమా రంగ సంస్థ భారతీయ జీవిత బీమా కంపెనీ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (LIC) తమ పాలసీదారులు, కస్టమర్లకు హెచ్చరికలు జారీ చేసింది. ఎల్ఐసీ వినియోగదారులు ఫేక్ యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అయితే ఎల్ఐసీ పేరుతో నకిలీ యాప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని తాము గుర్తించామని, వాటిని నమ్మి మోసపోయే ప్రమాదం ఉందని పాలసీదారులను సూచించింది. నకిలీ యాప్‌స్‌ను ఎల్ఐసీ యాప్‌గా నమ్మి మోసపోవద్దని వినియోగదారులకు సూచించింది. ఎల్ఐసీ ఇండియా పేరుతో కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు వైరల్ అవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, అందుకే వినియోగదారులను, పాలసీదారులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపింది. నకిలీ యాప్‌లను నమ్మి ఎలాంటి లావాదేవీలు చేయవద్దని, కేవలం ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్ సహా ఎల్ఐసీ వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్న ఇతర




మార్గాల ద్వారా మాత్రమే లావాదేవీలు చేయాలని సూచించింది. లావాదేవీలు అధికారిక మార్గాల ద్వారా జరుగుతున్నాయని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి. URLలు, యాప్‌లను తనిఖీ చేయండి. ఏదైనా వివరాలను నమోదు చేసే ముందు, అది అధికారిక డొమైన్‌కు చెందినదో లేదో నిర్ధారించడానికి URLను క్రాస్‌చెక్ చేయాలని సూచించింది ఎల్ఐసీ.

# పట్టపగ్గాలు లేకుండా పసిడి పరుగులు

## రూ.8 వేలు పెరిగిన బంగారం.. లక్ష మార్క్ దాటుతుందా?



బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు సృష్టిస్తున్నాయి. ముందే పెళ్లిళ్ల సీజన్ రానుంది. దీంతో రానున్న రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (IBJA) బంగారం ధరలను రోజుకు రెండుసార్లు, మధ్యాహ్నం, సాయంత్రం విడుదల చేస్తుంది.. బంగారం ధర రన్ రాజా రన్ అంటూ పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఏకంగా 8 వేలు పెరిగింది. 24క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర ఇవాళ 86 వేలు దాటింది. ఈ దూకుడు ఇంతటితో ఆగుతుందా? లక్ష మార్క్‌ను టచ్ చేస్తుందా? అసలే మాఘమాసం.. తెలుగురాష్ట్రాల్లో మార్చి 26 వరకు లక్షలాది వివాహాలు జరగనున్నాయి. ఈ క్రమంలో పెరిగిపోతున్న బంగారం ధరలు చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. దీంతో దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఇదే సమయంలో దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయంటున్నారు ఎక్స్‌పర్ట్స్ . ముందు ముందు 10 గ్రాముల బంగారం ధర లక్ష దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంటుంది. కొన్ని రాష్ట్రాల్లో అయితే లక్ష 10 వేల రూపాయలకు చేరువలో ఉంది. బడ్జెట్‌కు ముందు నుంచే బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

# అమెజాన్‌లో గేమింగ్ ల్యాప్‌టాప్స్‌పై బంపర్ ఆఫర్.. ది బెస్ట్ ఇవే..!




ఆధునిక కాలంలో ఆన్ లైన్ గేమింగ్ కు ఆదరణ పెరిగింది. పిల్లల నుంచి పెద్దల వరకూ వీటిపై ఆసక్తి చూపుతున్నారు. మెదడుకు పదును పెట్టే, ఉత్సాహాన్ని కలిగించే, వినోదాన్ని అందించే రకరకాల గేమ్ లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడంలోనూ కీలకంగా మారాయి. అయితే గేమింగ్ కోసం సాధారణ ల్యాప్ టాప్ లు పనికి రావు. దానికి వేగవంతమైనప్రాసెసర్, మంచి బ్యాటరీ, స్పష్టమైన స్క్రీన్ చాలా అవసరం. ఈ నేపథ్యంలో గేమింగ్ కోసం వివిధ కంపెనీలు ప్రత్యేకంగా ల్యాప్ టాప్ లను రూపొందించాయి. అమెజాన్ లో భారీ డిస్కౌంట్ పై అందుబాటులో ఉన్నల్యాప్ టాప్ లు, వాటి ప్రత్యేకతలను తెలుసుకుందాం. మార్కెట్ లో అందుబాటులో ఉన్న అత్యుత్తమ గేమింగ్ ల్యాప్ టాప్ లలో అసస్ టీయూఎఫ్ గేమింగ్ ఎఫ్17 ముందు వరుసలో ఉంటుంది. దీనిలోని స్మార్ట్ కూలింగ్ టెక్నాలజీ తో ఎక్కువ కాలం పనిచేస్తుంది. ఐపీఎస్ ప్యానెల్ తో కూడిన హెచ్ డీ 17.3 అంగుళాల స్క్రీన్, ఎన్వీఐడీఐఏ జీఫోర్స్ ఆర్టీఎక్స్ 2050 గ్రాఫిక్ కార్డుతో గేమింగ్, వీడియో ఎడిటింగ్ చాలా వేగంగా చేసుకోవచ్చు. విస్తరించుకోగల 16 జీబీ ర్యామ్, హేవీ డ్యూటీ ఫైల్స్ ను దాచుకోవడానికి 512 జీబీ ఎస్ఎస్డీ, విండోస్ 11 హోమ్ ఆపరేటింగ్ సిస్టమ్, యాంటీ గ్లేర్, బ్యాక్ లైట్ కీబోర్డు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి.

అమెజాన్ లో 53,990కి ఈ ల్యాప్ టాప్ అందుబాటులో ఉంది. ఏసర్ ఆస్పైర్ 5 గేమింగ్ ల్యాప్ టాప్ పనితీరు చాలా సమర్థంగా ఉంటుంది. ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్, ఎన్వీఐడీఐఏ జీఫోర్స్ ఆర్టీఎక్స్ 2050 గ్రాఫిక్ కార్డు తో వేగంగా పని చేసుకోవచ్చు. 15.6అంగుళాల పూర్తి హెచ్ డీ స్క్రీన్ తో విజువల్ చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఏసర్ కామ్ఫైవ్యూ డిస్ ప్లే కారణంగా కళ్లకు ఎలాంటి ఒత్తిడి ఉండదు. 170 డిగ్రీల కోణంలోనూ స్పష్టంగా చూడవచ్చు. 16 జీబీ ర్యామ్, 512 జీబీ సాలిడ్ స్టేట్ డ్రైవ్, చీకటిలోనూ కనిపించేలా బ్యాక్ లైట్ కీ బోర్డు, అంతర్నిర్మిత ఫింగర్ ప్రింట్ రీడర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ల్యాప్ టాప్ ను అమెజాన్ లో రూ.56,990కి కొనుగోలు చేయవచ్చు. ఏసర్ ఆస్పైర్ 5 గేమింగ్ ల్యాప్ టాప్ పనితీరు చాలా సమర్థంగా ఉంటుంది. ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్, ఎన్వీఐడీఐఏ జీఫోర్స్ ఆర్టీఎక్స్ 2050 గ్రాఫిక్ కార్డు తో వేగంగా పని చేసుకోవచ్చు. 15.6 అంగుళాల పూర్తి హెచ్ డీ స్క్రీన్ తో విజువల్ చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఏసర్ కామ్ఫైవ్యూ డిస్ ప్లే కారణంగా కళ్లకు ఎలాంటి ఒత్తిడి ఉండదు. 170 డిగ్రీల కోణంలోనూ స్పష్టంగా చూడవచ్చు. 16 జీబీ ర్యామ్, 512 జీబీ సాలిడ్ స్టేట్ డ్రైవ్, చీకటిలోనూ కనిపించేలా బ్యాక్ లైట్ కీ బోర్డు, అంతర్నిర్మిత ఫింగర్ ప్రింట్ రీడర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ల్యాప్ టాప్ ను అమెజాన్ లో రూ.56,990కి కొనుగోలు చేయవచ్చు.

# పనోరమిక్ సన్‌రూఫ్‌తో ఎంజీ ఆస్టర్-2025

## ధర రూ.9.99 లక్షల నుంచి ప్రారంభం..!

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా దేశీయ మార్కెట్‌లో ఎంజీ ఆస్టర్ 2025 కారును ఆవిష్కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్లతో వస్తున్న తొలి కారు. షైన్, సెలెక్ట్ వేరియంట్లలో కొత్త ఫీచర్లతో ఎంజీ ఆస్టర్ - 2025 తీసుకొచ్చింది. షైన్ వేరియంట్ పనోరమిక్ సన్‌రూఫ్, సిక్స్ స్పీకర్లతో వస్తోంది. పనోరమిక్ సన్‌రూఫ్‌తో వస్తున్న ఎంజీ ఆస్టర్ షైన్ రూ.12.5 లక్షల్లోపు ధరకే అందుబాటులో ఉంటుంది. సెలెక్ట్ వేరియంట్ సిక్స్ ఎయిర్‌బ్యాగ్స్, ప్రీమియం ఐవరీ లెదరట్టే సీట్లతోపాటు సేఫ్టీ, కంఫర్ట్ ఫీచర్లతో వస్తోంది. - ఎంజీ ఆస్టర్ 2025 కారు స్ప్రింట్, షైన్, సెలెక్ట్, షార్ప్ ప్రో (Sharp Pro), శావీ ప్రో (Savvy Pro) వేరియంట్లలో లభిస్తుంది. దీని ధర




రూ.9.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఎంజీ ఆస్టర్ 2025 కారు 14 అటానమస్ లెవల్ 2 ఫీచర్లు, మిడ్ రేంజ్ రాడార్లు, మల్టీ పర్పస్ కెమెరా, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (అడాస్) ఫీచర్లతో వస్తోంది.



# దేశం-విదేశం

## NATIONAL-INTERNATIONAL



## రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యావాద తీర్మానం..

# కాంగ్రెస్‌ను చీల్చి చెండాడిన మోదీ

దివ్యాంగుల సంక్షేమం కోసం తాము ఒక ప్రణాళికను రూపొందించడమే కాకుండా దానిని క్షేత్రస్థాయిలో కూడా అమలు చేశామని ప్రధాని మోదీ అన్నారు. లింగమార్పిడి సమాజం హక్కులకు సంబంధించి, దానికి చట్టపరమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నించామని వివరించారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యావాద తీర్మానంలో మాట్లాడారు ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్‌ను మోదీ చీల్చి చెండాడారు. రిజర్వేషన్ల పేరుతో దేశ ప్రజలను మళ్లీ విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా దేశం లోని పేదలకు తమ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు మోదీ. రాజ్యాంగ నిర్మాల అంబేద్కర్‌ను కాంగ్రెస్ నేతలు జీవితాంతం అవమానించారని అన్నారు ప్రధాని మోదీ. అంబేద్కర్ పేరు వింటే కాంగ్రెస్ నేతలకు చిరాకని , అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వలేదన్నారు. ఇప్పుడు జై భీమ్ నినాదాలతో కపటనాటకాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నుంచి సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు అని, ఎందుకంటే ఇది వారి ఆలోచన, అవగాహనకు మించినదని మోదీ అన్నారు. కాంగ్రెస్ లాంటి పెద్ద పార్టీ ఒక కుటుంబానికి అంకితం అయిందని, అటువంటి పరిస్థితిలో అందరి మద్దతు, అందరి అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమేనని, దేశ ప్రజలు మూడోసారి తమకు అవకాశం ఇచ్చారన్నారు. తమకు దేశమే అన్నింటికన్నా ముఖ్యం




అని అన్నారు. మా విధానాలు, కార్యక్రమాలలో నిరంతరం దేశానికి సేవ చేయడానికి ప్రయత్నించామని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ హయాంలో ప్రతిదానిలోనూ బుజ్జగింపు ఉండేదని, ప్రతిదానిలోనూ బుజ్జగింపు రాజకీయాలు ఉన్నాయని విమర్శించారు. మా ప్రభుత్వం ఎస్సీఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం ద్వారా దళిత, గిరిజన సమాజ గౌరవం, భద్రత పట్ల తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. నేడు, కులతత్వ విషాన్ని వ్యాప్తి చేయడానికి చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని, మూడు దశాబ్దాలుగా ఉభయ సభలకు చెందిన OBC ఎంపీలు OBC కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే ఉన్నారన్నారని, కానీ అది తిరస్కరణకు గురవుతుందన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం తాము ఒక ప్రణాళికను రూపొందించడమే కాకుండా దానిని క్షేత్రస్థాయిలో కూడా అమలు చేశామని ప్రధాని మోదీ అన్నారు. లింగమార్పిడి సమాజం హక్కులకు సంబంధించి, దానికి చట్టపరమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నించామని వివరించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో మహిళా శక్తి సహకారాన్ని ఎవరూ కాదనలేరన్నారు.

# చైనా డీప్‌సీక్‌పై దక్షిణ కొరియా నిషేధం

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో చైనాకు చెందిన డీప్‌సీక్ పెను సంచలనాలను సృష్టిస్తోంది. ఓపెన్ ఏఐకు చెందిన చాట్‌జీపీటీ, గూగుల్‌కు చెందిన జెమినీ, మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన అజురా, కోపైలట్‌ను తోసిరాజని 'డీప్‌సీక్' కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం 'డీప్‌సీక్'ని ఉద్దేశిస్తూ.. అమెరికన్ టెక్ కంపెనీలకు ఇదో మేల్కొలుపు అంటూ వ్యాఖ్యానించారంటే ఇది ఏ స్థాయిలో సంచలనాలను సృష్టిస్తున్నదో అర్థంచేసుకోవచ్చు. అయితే, తక్కువ ఖర్చుతో చాట్ జీపీటీతో సమానమైన ఫీచర్‌స్‌ను అందిస్తూ మార్కెట్‌లోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే సూపర్ పాపులర్ అయిన డీప్‌సీక్ యాప్‌పై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఆ యాప్ భద్రతా ప్రమాణాలను పాటించదని, వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యాప్ సేవలపై పలు దేశాలు ఇప్పటికే నిషేధం విధించాయి. ఆస్ట్రేలియా, ఇటలీ, తైవాన్ దేశాలు చైనా డీప్‌సీక్ వాడకంపై నిషేధం




విధించాయి. భారత ప్రభుత్వం సైతం ఆఫీస్ కంప్యూటర్లు, ఇతర పరికరాల్లో చాట్‌జీపీటీ, డీప్‌సీక్ వంటి కృత్రిమ మేధ(ఏఐ) యాప్‌లను వాడరాదని, డౌన్‌లోడ్ చేయరాదని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా దక్షిణ కొరియా సైతం ఈ డీప్‌సీక్‌పై వేటు వేసింది. ఆ దేశ రక్షణ, వాణిజ్య కంప్యూటర్లలో డీప్‌సీక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. దీని వినియోగంపై పలు దేశాల నుంచి వస్తున్న ఆందోళన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# తాగే నీటిలో విషం కలిపి.. పదేళ్ల కుమారుడ్ని చంపిన తండ్రి

**అహ్మదాబాద్:** ఒక వ్యక్తి తన ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించాడు. తాగే నీటిలో విషం కలిపి పదేళ్ల కుమారుడికి ఇచ్చాడు. అది తాగిన ఆ బాలుడి ఆరోగ్యం విషమించింది. ఇది చూసి భయాందోళన చెందిన తండ్రి సూసైడ్ ప్లాన్ విరమించుకున్నాడు. ఆ ఇంటి నుంచి పారిపోయాడు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బాపూనగర్ ప్రాంతంలో నివసించే 47 ఏళ్ల కల్పేష్ గోహెల్ తన ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఫిబ్రవరి 4న భార్య ఇంట్లో లేని సమయంలో పదేళ్ల కుమారుడు ఓం, 15 ఏళ్ల కుమార్తె జియాకు విషం ఇచ్చి చంపాలని తండ్రి ప్లాన్ వేశాడు. తొలుత వాంతులు కాకుండా ఉండేందుకు వారికి మెడిసిన్ ఇచ్చాడు. ఆ తర్వాత విషం కలిపిన నీటిని కుమారుడికి ఇచ్చి తాగించాడు. కాగా, ఆ నీటిని తాగిన వెంటనే పదేళ్ల కుమారుడికి వాంతులయ్యాయి. బాలుడి శరీరం రంగు మారడంతోపాటు అతడి ఆరోగ్యం క్షీణించింది. ఇది చూసి భయాందోళన చెందిన కల్పేష్ గోహెల్ తన మొబైల్ ఫోన్ ఇంట్లో వదిలేసి పారిపోయాడు. తమ్ముడి పరిస్థితి గమనించిన అతడి కుమార్తె వెంటనే తన బంధువుతోపాటు అంబులెన్స్‌కు ఫోన్ చేసింది. వారు ఆ బాలుడ్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తండ్రి విషం ఇచ్చి చంపిన కుమారుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కల్పేష్ గోహెల్ ఆచూకీని గుర్తించి అతడ్ని అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# చంద్రుడిపై ఢీకొన్న గ్రహశకలం..

## 130 అణుబాంబుల కంటే తీవ్రమైన పేలుడు

చంద్రుడి దక్షిణ భాగం (ఫార్ సైడ్)లో విస్తారమైన రెండు లోయలు ఉన్నట్టు లూనార్ అండ్ ప్లానెటరీ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌పీఐ) శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఎన్నో ఏండ్ల క్రితం ఓ గ్రహశకలం గంటకు దాదాపు 55 వేల కిలోమీటర్ల వేగంతో జాబిల్లి ఉపరితలాన్ని ఢీకొనడం వల్ల ఈ లోయలు ఏర్పడ్డాయని, ఆ భారీ పేలుడుతో వెలువడిన శక్తి ఒకేసారి 130 అణుబాంబులు పేలడం ద్వారా వెలువడే శక్తి కంటే అధికమైనదని ప్రకటించారు. గ్రహవ్యవస్థ కల్లోలంగా ఉన్న సమయంలో గ్రహశకలాలు, తోకచుక్కలు ఢీకొని భూమి, చంద్రుడు తిరిగి పైకి వస్తున్నప్పుడు ఈ లోయలు ఏర్పడ్డాయని, ఇవి అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ అంత వెడల్పు, లోతు ఉన్నాయని తెలిపారు. వీటిలో 'వల్లిస్ ప్లాంక్' అనే లోయ 280 కి.మీ (174 మైళ్ల) పొడవు, 3.5 కి.మీ (2.2 మైళ్ల) లోతు, 'వల్లిస్ ష్రింగర్' అనే మరో లోయ 270 కి.మీ (168 మైళ్ల) పొడవు, 2.7 కి.మీ (1.7 మైళ్ల)



లోతు ఉన్నట్టు తమ అధ్యయనంలో తేలిందని వివరించారు. ఈ అధ్యయన వివరాలు 'జర్నల్ నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. గతంలో ఓ గ్రహశకలం లేదా తోకచుక్క చంద్రుడి దక్షిణ ధృవంలో ఉన్న మాలాపెర్ట్, మౌటన్ పర్వత శిఖరాల మీదుగా దూసుకొచ్చి జాబిల్లిని ఢీకొన్నదని, దీంతో ఎగసిపడిన శిథిలాలు గంటకు దాదాపు 3,600 కి.మీ (2,237 మైళ్ల) వేగంతో చంద్రుడి ఉపరితలంపై పడటంతో ఈ లోయలు ఏర్పడ్డాయని ఈ అధ్యయన పత్రం ప్రధాన రచయిత డేవిడ్ క్రింగ్ పేర్కొన్నారు. అమెరికాలో గ్రాండ్ కాన్యన్ ఏర్పడేందుకు మిలియన్ల సంవత్సరాలు పట్టినప్పటికీ చంద్రుడిపై ఈ రెండు లోయలు 10 నిమిషాల్లోపే ఏర్పడ్డాయని స్పష్టం చేశారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'కు చెందిన రోబోటిక్ లూనార్ రికనైసెన్స్ ఆర్బిటర్ స్పేస్‌క్రాఫ్ట్ సేకరించిన సమాచారాన్ని ఉపయోగించుకుని ఈ లోయలను గుర్తించినట్టు తెలిపారు.




అందం అభినయం ఉన్న..

# అవకాశాలు మాత్రం లేవు




వివిధ కారణాలతో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నప్పటికీ సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్ తో నిత్యం టచ్ లో ఉంటారు కొందరు అందాల భామలు. అలా ఇప్పుడు కూడా ఓ తెలుగు హీరోయిన్ నెట్టింట గత్తర లేపుతోంది. అందం అభినయం ఉన్న కూడా అవకాశాలు మాత్రం అందుకోలేకపోతుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? సినిమా ఇండస్ట్రీలో అందం అభినయం ఉండి అవకాశాలు రాక ఎదురు చూస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఛాన్స్ లు రాక ఇండస్ట్రీకి దూరం అయ్యారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో అవకాశాలు తగ్గి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత కోలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. అలాగే కన్నడ, మలయాళంలోనూ ట్రై చేసింది. అయినా సక్సెస్ అవ్వలేదు. ఓ దర్శకుడిని రహస్యంగా పెళ్లి చేసుకొని వార్తల్లోనూ నిలిచింది. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? చాలా మంది ముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో పూనమ్ బజ్వా ఒకరు. నవదీప్ హీరోగా నటించిన మొదటి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత ప్రేమంటే ఇంతే అనే సినిమాలో నటించారు. ఆతర్వాత నాగార్జున హీరోగా నటించిన బాస్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. అలాగే అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాలో హీరోయిన్ సిస్టర్ గా నటించింది.

## ఫ్లాప్ సినిమా పుణ్యమా అని స్టార్ హీరో మూవీలో ఛాన్స్..

### అసలు విషయం చెప్పిన బ్యూటీ

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా కెరీర్ సాగించడం అంత ఈజీ టాస్క్ కాదు. ఆనపకాయ అంత టాలెంట్ తో పాటు ఆవగింజ అంత అదృష్టం కూడా ఉండాలి. అందం, అభినయం ఉన్నా.. కొందరికి అవకాశాలు పెద్దగా రావు. కానీ మీరు పైన ఫోటోలో చూస్తున్న అమ్మాయి మాత్రం అందుకు మినహాయింపు. తెలుగనాట అడుగుపెట్టడమే.. స్టార్ హీరోల సరసన నటిస్తూ దూసుకుపోతుంది. ఇండస్ట్రీలో కొత్త ముద్దుగుమ్మల సందడి కనిపిస్తుంది. రీసెంట్ గా వచ్చిన అందాల భామలు వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ ఛాన్స్ లు అందుకుంటూ పాన్ ఇండియా హీరోయిన్స్ గా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. మరికొంతమంది భామలు ఇప్పటికీ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే చేసిన సినిమాలు కూడా ఫ్లాప్ అవుతున్నాయి. ఈ హీరోయిన్ పరిస్థితి కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవుతూ వచ్చాయి .. దాంతో ఛాన్స్ లు అందుకోవడంలోనూ వెనకబడింది ఈ అమ్మడు మొత్తానికి ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ఛాన్స్ లు అందుకుంటుంది. అంతే కాదు ఓ ఫ్లాప్ సినిమాతో ఓ స్టార్ హీరోతో సినిమా చేసే ఛాన్స్ అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఓ సూపర్ హిట్ సినిమా వస్తే.. హీరో, హీరోయిన్స్ కు ఆఫర్స్ క్యూ కట్టడం మనం చూస్తూనే ఉంటాం. ఒక్క సినిమాతో హిట్ అందుకొని నాలుగు ఐదు సినిమాలను లైనప్ చేస్తున్నారు. కాగా ఇప్పుడు ఓ హీరోయిన్ డిజాస్టర్ సినిమాతో స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా చెప్పింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే. ఒకప్పుడు టాలీవుడ్ ను ఏలింది పూజా హెగ్డే. ప్రస్తుతం వరుస ఆఫర్స్ అందుకుంటుంది.

# ప్రభాస్‌కు జోడీగా సాయి పల్లవి



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. రీసెంట్ గా రెండు బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ జోష్ లో ఉన్నాడు రెబల్ స్టార్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా సంచలన విజయం సాధించింది. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. మరోసారి ప్రభాస్ సత్తా ఎంతో బాక్సాఫీస్ కు రుచి చూపింది సలార్ ఈ సినిమా దాదాపు రూ. 700కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సెకండ్ పార్ట్ ను తెరకెక్కించనున్నారు. అలాగే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి సినిమా చేశాడు ప్రభాస్. ఇక ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. బాక్సాఫీస్ ను షేక్ చేసింది కల్కి.. ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల షూటింగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నాడు ప్రభాస్. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలతో పాటు సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్, ప్రశాంత్ సలార్ 2, కల్కి 2 సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు హనురాఘవపుడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. హను తెరకెక్కిస్తున్న సినిమాకు ఫౌజీ అనే ఆసక్తికర టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమా యుద్ధనేపథ్యంలో ఉంటదని టాక్. కాగా ఈ సినిమా పూజాకార్యక్రమం ఆ మధ్య మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ను కూడా ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తుందని కన్ఫార్మ్ చేశారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఫౌజీ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. పీరియాడిక్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఫ్లాష్‌బ్యాక్ స్టోరీలో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని భావించిన దర్శకుడు ఆమెను సంప్రదించినట్టు తెలుస్తుంది.



## క్రీడా వార్తలు | SPORTS NEWS





శ్రేయస్, గిల్, అక్షర్ హాఫ్ సెంచరీల మోత

# తొలి వన్డేలో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్

**మహా:** వన్డే సిరీస్ లోనూ టీమిండియా బోణీ చేసింది. నాగ్‌పూర్ లో గురువారం (ఫిబ్రవరి 6) జరిగిన తొలి వన్డేలో 4 వికెట్లతో విజయం సాధించింది. నిజానికి మరింత ఘనంగా గెలిచేలా కనిపించినా.. చివర్లో వరుసగా వికెట్లు కోల్పోయింది. 249 పరుగుల లక్ష్యాన్ని 38.4 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి ఛేదించింది. గిల్ 87, శ్రేయస్ 59, అక్షర్ పటేల్ 52 పరుగులు చేశారు.

### ఆడుతూ పాడుతూ గెలిచేసిన టీమిండియా

ఇంగ్లండ్ తో తొలి వన్డేలో ఆల్ రౌండ్ ప్రదర్శనతో టీమిండియా ఆడుతూపాడుతూ విజయం సాధించింది. ఛేజింగ్ లో కెప్టెన్ రోహిత్ శర్మ (2), యశస్వి (15) విఫలమైనా.. తర్వాత ముగ్గురు హాఫ్ సెంచరీలు చేయడంతో మరో 11.2 ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్ చేజ్ చేసింది. ఛేజింగ్ లో 19 పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయింది. అయితే ఈ దశలో శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ కలిసి మూడో వికెట్ కు 94 పరుగులు జోడించారు. దూకుడుగా ఆడిన శ్రేయస్.. 30 బంతుల్లోనే 8 ఫోర్లు, 2 సిక్స్ లతో హాఫ్ సెంచరీ చేశాడు. అటు గిల్ నిదానంగా ఆడినా.. అతడు కూడా 60 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రేయస్ 59 రన్స్ చేసి ఔటైన తర్వాత బ్యాటింగ్ లో ప్రమోషన్ పొందిన అక్షర్ పటేల్ కూడా దూకుడుగా ఆడాడు. అక్షర్ కూడా 46 బంతుల్లోనే ఫిఫ్టీ మార్క్ అందుకున్నాడు. గిల్ తో కలిసి అతడు నాలుగో వికెట్ కు 108 పరుగులు జోడించాడు. ఆ తర్వాత 52 పరుగుల దగ్గర ఔటయ్యాడు. గిల్ సెంచరీ చేస్తాడనుకున్నా.. 87 రన్స్ చేసి పెవిలియన్ చేరాడు. మధ్యలో కేఎల్ రాహుల్ (2) నిరాశ పరిచాడు. చివర్లో వరుస వికెట్లతో ఉత్కంఠ నెలకొన్నా.. జడేజా, హార్దిక్ మరో వికెట్ పడకుండా గెలిపించారు.



### ఇంగ్లండ్ కుదేలు

అంతకుముందు ఇంగ్లండ్ కు మంచి ఆరంభం లభించినా.. ఆ టీమ్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. దీంతో మంచి బ్యాటింగ్ పిచ్ పై ఆ టీమ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకే ఆలౌటైంది. జడేజా, హర్షిత్ చెరో మూడు వికెట్లు తీసుకున్నారు.

### హర్షిత్ పేస్ దెబ్బ..

ఇంగ్లండ్ ను ఓ వైపు హర్షిత్ పేస్.. మరోవైపు జడేజా స్పిన్ దారుణంగా దెబ్బ తీశాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ కు మంచి ఆరంభమే లభించింది. ఒకదశలో ఆ టీమ్ 8.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 75 రన్స్ చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ఊపు మీద కనిపించారు. అయితే 8.5 దగ్గర తొలి వికెట్ పడటంతో ఇంగ్లండ్ పతనం మొదలైంది. మొదట ఫిల్ సాల్ట్ (43) రనౌటయ్యాడు. ఇక ఆ బెన్ డకెట్ (32), హ్యారీ బ్రూక్ (0)లను హర్షిత్ ఒకే ఓవర్లో వెనక్కి పంపించాడు. దీంతో ఇంగ్లండ్ 77 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అక్కడి నుంచి ఆ టీమ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూనే ఉంది. భారీ భాగస్వామ్యం ఒక్కటి కూడా నమోదు కాలేదు.

### జడేజా స్పిన్ మ్యాజిక్

హర్షిత్ పేస్ కు జడేజా స్పిన్ కూడా తోడవడంతో ఇంగ్లండ్ కోలుకోలేకపోయింది. చివరికి 47.4 ఓవర్లలో 248 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లండ్ టీమ్ లో కెప్టెన్ జోస్ బట్లర్ (52), జాకబ్ బేతెల్ (51) హాఫ్ సెంచరీలతో రాణించారు. టీమిండియా బౌలర్లలో హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా చెరో మూడు వికెట్లు తీసుకున్నారు. షమి, అక్షర్ పటేల్, కుల్దీప్ లకు తలా ఒక వికెట్ పడింది. ఒకరు రనౌటయ్యారు. పిచ్ బ్యాటింగ్ కు అనుకూలిస్తుందని చెప్పడంతో భారీ స్కోర్లు ఖాయమని అందరూ భావించారు. కానీ ఇంగ్లండ్ మాత్రం పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోలేకపోయింది. టీమిండియా బౌలర్ల ధాటికి వికెట్లు పారేసుకుంది. దీంతో భారీ స్కోరు సాధించలేకపోయింది.



# ఇక రిటైరైపో..

### రెండే పరుగులు చేసిన రోహిత్‌ను దారుణంగా ట్రోల్ చేస్తున్న ఫ్యాన్స్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై దారుణమైన ట్రోలింగ్ జరుగుతోంది. తనకు ఎంతో కలిసి వచ్చిన వన్డే ఫార్మాట్లో అయినా అతడు తిరిగి ఫామ్ లోకి వస్తాడని అనుకున్నా.. ఇంగ్లండ్ తో తొలి వన్డేలో 7 బంతుల్లో రెండే పరుగులు చేసి ఔటయ్యాడు. దీంతో ఇక రిటైరైపో అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేస్తున్నారు.

**రోహిత్.. రిటైరైపో..**

రోహిత్ శర్మ కొన్నాళ్లుగా కెప్టెన్ గా, బ్యాటర్ గా విఫలమవుతూనే ఉన్నాడు. స్వదేశంలో న్యూజిలాండ్ తో టెస్టు సిరీస్, ఆ తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ విఫలమయ్యాడు. ఇప్పుడు వన్డేల్లో అయినా గాడిలో పడతాడని అనుకుంటే.. తొలి మ్యాచ్ లో కేవలం రెండే పరుగులు చేసి నిరాశ పరిచాడు. దీంతో సహనం కోల్పోయిన అభిమానులు.. రోహిత్ పై ట్రోలింగ్ కు దిగారు. "రోహిత్ శర్మ ఇప్పుడు టీమ్ కు నువ్వో భారం.. దయచేసి రిటైరైపో బ్రో.. ఎంతో మంది యువ ప్లేయర్స్ అవకాశాలను నువ్వు లాగేసుకుంటున్నావ్" అంటూ ఓ అభిమాని మండిపడ్డాడు. రిటైర్ అనే పదం కూడా రిటైరవుతుందేమో కానీ రోహిత్ శర్మ మాత్రం రిటైరవడు అంటూ మరో అభిమాని సెటైర్ వేశాడు. రోహిత్ శర్మను ఔట్ చేయడానికి ఎలాంటి బాల్ వేయాలి.. ఓ లీగల్ బాల్ అయితే చాలు అని మరో ఫ్యాన్ దారుణంగా ట్రోల్ చేశాడు. ఇలా టీమిండియా కెప్టెన్ పై సోషల్ మీడియాలో విపరీతమైన నెగటివ్ కామెంట్స్, పోస్టులు వస్తున్నాయి.

**రోహిత్ శర్మ చెత్త ఫామ్**

రోహిత్ శర్మ ఫార్మాట్ తో సంబంధం లేకుండా విఫలమవుతూనే ఉన్నాడు. తాజాగా నాగ్‌పూర్ లో ఇంగ్లండ్ తో తొలి వన్డేలోనూ అదే కొనసాగింది. గతేడాది టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఆ ఫార్మాట్ నుంచి తప్పుకున్న రోహిత్.. వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్నాడు. ఈ రెండు ఫార్మాట్లు కలిపి అతడు గత 16 ఇన్నింగ్స్ లో కేవలం 166 రన్స్ చేశాడు. సగటు కేవలం 10.37 మాత్రమే. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ లో తొలి టెస్టుకు దూరమై.. తర్వాత మూడు టెస్టుల్లో విఫలమవడంతో చివరి టెస్టు ఆడలేదు. అప్పుడే ఇక రోహిత్ రిటైరవుతాడన్న వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై అతడు తీవ్రంగా స్పందించాడు. ఏసీ రూమ్ లో ల్యాప్‌టాప్ పట్టుకొని కూర్చునే వ్యక్తి తమకు ఏం చేయాలో చెప్పాల్సిన అవసరం లేదంటూ మీడియాపై మండిపడ్డాడు. ఇంగ్లండ్ తో తొలి వన్డేకు ముందు కూడా మీడియాతో కాస్త అసహనంగానే మాట్లాడాడు. ఇప్పుడు తొలి వన్డేలో వైఫల్యంతో అతనిపై మరిన్ని విమర్శలు వెల్లువెత్తనున్నాయి. మరి వీటి నుంచి అతడు ఎలా గట్టెక్కుతాడో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com